నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 26 • పేజీలు : 8 • శనివారం 26 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati

ఢిల్లీలో తీవ్రంగా వాయు కాలుష్యం

- వాయు కాలుష్యంపై కేంద్రం కీలక సూచనలు

న్యూఢిల్లీ,అక్టోబరు 25 : దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగలబెటడానికి తోడు.. పొగ మంచు రాజధాని ప్రాంతాన్ని కమ్మేయడంతో రోజురోజుకూ కాలుష్యం పెరిగిపోతోంది. రాజధానిలో మిగతా 7లో

వైద్యరంగంలో ఆధునిక సాంకేతికత అవసరం

- భారత రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ,అక్టోబరు 25 : దేశంలోని మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం కోసం వైద్యరంగంలో ఆధునిక సాంకేతికత అత్యవసరమని రాష్ట్రపతి పేర్కొన్నారు.రాష్ట్రంలోని నాలుగు ఉన్నత విద్యా సంస్థల స్నాతకోత్సవాల్లో పాల్గొనేందుకు రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రపతి ఛత్తీస్గఢ్ చేరుకున్నారు. రాయ్పూర్లోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ మిగతా 7లో

సిజెఐగా జస్టిస్ ఖన్నా 11న ప్రమాణం

- ఆరు నెలలపాటు పదవిలో కొనసాగున్న ఖన్నా

న్యూఢిల్లీ,అక్టోబరు 25 : భారత సుప్రీం తదుపరి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఆయన ఈ నెల 11న బాధ్యతలు చేపడతారు. కేవలం ఆరు నెలలు మాత్రమే పదవిలో మిగతా 7లో

మోదీతో జర్మనీ ఛాన్సలర్ సమావేశం

- ◆ ఇరు దేశాల మధ్య పలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు
- ◆ రక్షణ,వాణిజ్యం,ఇంధన రంగాలపై విస్తృత స్థాయిలో చర్చలు
- ◆ మూడు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీకి వచ్చిన ఒలాఫ్ స్కోల్జ్
- ◆ భారత్,జర్మనీలు 2000 నుంచి వ్యూహాత్మక భాగస్వామ్యం కలిగి ఉన్నాం
- ◆ జర్మనీ వీసాలు 20 వేలు నుంచి 90 వేలకు పెంపు..
- ◆ వెల్లడించిన భారత ప్రధాని నరేంద్రమోదీ

న్యూఢిల్లీ,అక్టోబరు 25 : భారత ప్రధాని నరేంద్ర మోదీతో జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్ సమావేశమయ్యారు. పలు అంశాలపై చర్చిం చేందుకు గాను శుక్రవారం వీరిద్దరూ సమావేశమ య్యారు. ఇందులో భాగంగానే ఇరు దేశాల మధ్య పలు ద్వైపాక్షిక సంబంధాలపై మిగతా 7లో



నేటి నుంచి టిడిపి సభ్యత్వ నమోదు

పార్టీ నేతలతో సిఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

- ◆ టిడిపి పార్టీని మరింత బలోపేతం చేయాలి
- ◆ నామినేటెడ్ పదవుల భర్తీపై నేతలతో చర్చలు
- ◆ సాధ్యమైనంత త్వరగా రెండో లిస్ట్ విడుదల చేసేలా కసరత్తు
- ◆ నామినేటెడ్ పదవుల భర్తీపై ఉదయం నుంచి మూడు గంటల పాటు నేతలతో సీఎం చర్చలు
- ◆ కష్టపడిన వారికే పదవి అనే విధానంలో భాగంగా నామినేటెడ్ పోస్టులకు ఎంపిక
- ◆ మొదటి దశలో ఇచ్చిన నామినేటెడ్ పదవులకు రెట్టింపు సంఖ్యలో రెండో జాబితా
- ◆ సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టేలా ఏర్పాట్లు
- ◆ తెదేపా కార్యకర్తలకు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా..
- ◆ రూ.100తోనే తెదేపా సభ్యత్వం

అమరావతి,అక్టోబరు 25 (ఆంధ్రపత్రిక): తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం నుంచి ప్రారంభం కానుంది. దీంతో కార్యక్రమం అమలుపై ఆ పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు సమీక్షించారు. పార్టీని బలోపేతం చేయడం, నామినేటెడ్ పదవుల భర్తీపై ఉండవల్లిలోని తన నివాసంలో నేతలతో చర్చించారు. శనివారం నుంచి ప్రారంభమయ్యే తెదేపా సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో మిగతా 7లో

ఉచిత సిలిండర్ పథకం..

- ◆ ఉచిత సిలిండర్‌కు 29 నుంచి బుకింగ్స్
- ◆ ఈ రెండు ఉంటే.. ఉచిత గ్యాస్ సిలిండరు
- ◆ 48 గంటల్లోపు వారి ఖాతాల్లోకి డబ్బు జమ
- ◆ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి,అక్టోబరు 25 (ఆంధ్రప్రత్రిక): ఏపీ ప్రభుత్వం దీపావళి కానుకగా ప్రకటించిన ఉచిత సిలిండర్ పథకానికి ఈనెల 29 నుంచి బుకింగ్స్ చేసుకోవచ్చని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఈనెల 30న సీఎం చేతుల మీదుగా తొలి మిగతా 7లో

హైదరాబాద్ అభివృద్ధి జరగాలి

- ◆ మూసీ పునరుజ్జీవం.. బాపూ ఘాట్ అభివృద్ధి
- ◆ వీటిని అడ్డుకోవాలని చూస్తున్న బిఆర్ఎస్, బిజెపి
- ◆ సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,అక్టోబరు 25 (ఆంధ్రప్రత్రిక): మూసీ పునరుజ్జీవాన్ని, బాపూఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోంది. కానీ మిగతా 7లో

కాలినడకన తిరుమల వెళ్తున్నారా..?

- తితిదే తాజా సూచనలు ఇవే - ఆరోగ్య సమస్యలుంటే నడక మార్గంలో రావద్దు - గుండె సంబంధిత వ్యాధులుంటే జాగ్రత్త
- నడక మార్గ భక్తులకు టిటిడి ముందస్తు హెచ్చరిక

ఉచితంగా ఇసుక సరఫరా

- ఉచిత ఇసుక పాలసీ ఉత్తర్వులు జారీ
- కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా ఆదేశాలు
- పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలకు ఆదేశం

అమరావతి,అక్టోబరు 25 (ఆంధ్రప్రత్రిక): ఏపీలో ఉచిత ఇసుక పాలసీ– 2024లో సీనరేజ్ ఛార్జిని మాఫీ చేస్తూ ప్రభుత్వం మిగతా 7లో

వాస్తవాలు రాయాలి

- ◆ జగన్ ఏదైనా చేయించగలడు..
- ◆ వైఎస్ అభిమానులకు షర్మిల సంచలన లేఖ
- ◆ మూడు పేజీల్లో కుటుంబ వ్యవహారాలపై వివరణ
- ◆ జగన్ ఆస్తి పంపకాల్లో చేసిన మోసాలపై ఏకరువు

అమరావతి,అక్టోబరు 25 (ఆంధ్రప్రత్రిక): సాక్షి పేపర్, ఛానెల్‌లో తనపై ప్రసారం చేస్తున్న వార్తలపై స్పష్టతను ఇస్తూ.. ఇవీ మిగతా 7లో

ఒడిశాలో తీరం దాటిన దానా తుఫాన్

- ◆ తీరం వెంట 120 కి.మీ వేగంతో గాలులు
- ◆ గాలుల ధాటికి పలుచోట్ల నేలకూలిన చెట్లు
- ◆ తీరప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు
- ◆ నేటి వరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదు

విశాఖ,అక్టోబరు 25(ఆంధ్రప్రత్రిక): వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'దానా' తుపాను తీరం దాటింది. ఒడిశాలోని బిత్తర్‌కనిక జాతీయ పార్క్, ధర్మా మధ్య గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ప్రక్రియ ప్రారంభమైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. శుక్రవారం మిగతా 7లో

చిత్ర పరిశ్రమకు శుభవార్త

- ◆ తెలుగు పరిశ్రమ విజయవాడకు తరలిరావాలి
- ◆ సినిమాల చిత్రీకరణ జరిగితే రెవెన్యూ పెరుగుతుంది..
- ◆ అందరికీ అనుకూలంగా ఉండేలా త్వరలో టూరిజం పాలసీ
- ◆ రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్

అమరావతి,అక్టోబరు 25 (ఆంధ్రప్రత్రిక): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుస్థిర పర్యాటకంపై దృష్టి సారిస్తోందని రాష్ట్ర పర్యటకశాఖ మిగతా 7లో

అల్లు అర్జున్ పిటిషన్‌పై విచారణ..

- ◆ సినీ నటుడు అల్లు అర్జున్‌కి ఎపి హైకోర్టులో ఊరట
- ◆ నవంబరు 6 వరకు తదుపరి చర్యలు తీసుకోవద్దు
- ◆ 6న తగిన ఉత్తర్వులిస్తామని తెలిపిన ఎపి హైకోర్టు

అమరావతి,అక్టోబరు 25 (ఆంధ్రప్రత్రిక): ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్‌కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారనే కారణంతో నంద్యాల పోలీసులు అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేశారు. తమపై నమోదు చేసిన కేసులను కొట్టేయాలంటూ అర్జున్, మాజీ ఎమ్మెల్యే కిశోర్‌రెడ్డి వేసిన వ్యాజ్యంపై హైకోర్టు విచారణ మిగతా 7లో



ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

పోల'వరం'?

"పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వ సహాయ సౌకర్యాలు వుంటాయి" అంటున్నారు బిజెపి నేత,రాష్ట్ర మంత్రి సత్యకుమార్.పోలవరం విషయంలో మొదటినుంచి కేంద్ర సహకారం సంపూర్ణంగా అందుతోందని గుర్తుచేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ జీవనాడిగా భావించే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కి,ప్రజలకు మేలు జరిగితే అంతకంటే కావలసింది ఏముంది?త్వరితగతిన ప్రాజెక్టు పూర్తయ్యే విధంగా బాధ్యత తీసుకుంటామని ప్రధాని నరేంద్రమోదీ కూడా చెబుతున్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే పట్టుకున్న ప్రాజెక్టుల్లో అమరావతి రాజధాని నిర్మాణం,పోలవరం పూర్తిచేయడం ప్రధానంగా కనిపిస్తున్నాయి. పోలవరం వెళ్ళి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ కూడా చేశారు. విదేశీ నిపుణులను కూడా రంగంలోకి దింపుతున్నారు. నిరంతరం సమీక్షలు చేస్తున్నారు. ఇంజనీరింగ్ అధికారులతోనూ సమావేశాలు నిర్వహిస్తున్నారు.అధికారం చేపట్టాక,ప్రధానమంత్రిని కలిసిన ప్రతిసారీ పోలవరం గురించి గుర్తుచేస్తున్నారు.ఎంత వేగంగా చేసినా నాలుగేళ్ళ పట్టవచ్చునని నిపుణుల మాటలను బట్టి అర్థం చేసుకోవాలి.ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే చెబుతున్నారు.త్వరగా జాతికి అంకితం చెయ్యాలని చూస్తున్నారు. ఇవన్నీ బాగానే వున్నాయి.కానీ! అన్నింటికంటే ముఖ్యం నిధులు.ఇక్కడ కేంద్ర సంపూర్ణ, సత్వర సహకారం కీలకం.రాష్ట్రంలోనూ,కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నడుస్తోంది. పైపెచ్చు కేంద్రప్రభుత్వంలో టీడీపీ తో,చంద్రబాబుతో మోదీకి రాజకీయంగా చాలా అవసరాలు వున్నాయి.కేంద్రం నుంచి ఏ పని చేయించుకోవాలన్నాడీ మంచి తరుణం. ఇదంతా చంద్రబాబుకు తెలియనిది కాదు.ఐనప్పటికీ ప్రతి క్షణం యుగంగా భావించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి వుంది.ప్రభుత్వంలో భాగస్వామ్యులైన జనసేన, బిజెపికి కూడా వుంది.పవన్ కల్యాణ్ ప్రస్తుతం ఉపముఖ్యమంత్రిగా కూడా వున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా వున్నపురందేశ్వరి ప్రస్తుతం లోక్ సభ సభ్యురాలుగానూ వున్నారు. కేంద్రమంత్రి మండలిలోనూ టీడీపీ సభ్యులు వున్నారు.వీరంతా కలిసి కేంద్రంపై ఒత్తిడి తెస్తారని విశ్వసిద్దాం.రాష్ట్రానికి జీవనాడిగా అభివర్ణించే పోలవరం ప్రాజెక్టు గురించి మరోసారి గుర్తు చేసుకుందాం.గోదావరి,కృష్ణా నదులను అనుసంధానిస్తూ పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం సమీపంలో నిర్మాణంలో ఉన్న ఈ ప్రాజెక్ట్ బహుళార్థ సాధక నీటి పారుదల పథకం.ఇది ఆంధ్రప్రదేశ్ లోని కోట్లాది ప్రజల జీవగడ్డ.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది.రాష్ట్ర పునర్విభజనలో భాగంగా చట్టం చేసింది.ఆ మధ్య డబ్బులు లేవంటూ యూ టర్న్ తీసుకుంది.అది ఏ మాత్రం ఎప్పటికీ న్యాయం కాదు.ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు తెలంగాణ ప్రాంతానికి హైదరాబాద్ వంటి వనరులు,ఆదాయ వనరులు కలిగివున్న రాజధాని దక్కింది.ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేదు.ఆదాయం పెద్దగా లేదు.ఇవన్నీ గుర్తెరిగి పార్లమెంట్ లో అప్పుడు చట్టం చేశారు.ప్రత్యేక హోదా ఇస్తామని తిరుమలస్వామి పాదాల చెంత సాక్షాత్తు ప్రధాని నరేంద్రమోదీ మాట ఇచ్చి తప్పారన్నది చేదునిజం.ఇప్పుడు దీని సంగతి స్వల్పంగా వుంది.అప్పట్లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పోలవరం ప్రాజెక్టు వ్యయాన్ని 20వేల కోట్ల రూపాయలకే కుదిస్తూ, ఆర్థిక సాయం చేయలేమని చేతులెత్తేసింది. అది చాలా అన్యాయమైన పరిణామాలు చోటుచేసుకున్నాయి.కరోనా వ్యాక్సిన్లు,తదితర అంశాల పేరు చెప్పి,తమ దగ్గర డబ్బులు లేవని కేంద్ర ప్రభుత్వం అప్పట్లో చెప్పింది.ఇప్పుడు అవే మాటలు వల్లిస్తే పరిస్థితులు లేవు.జగన్ ప్రభుత్వంపై చంద్రబాబు– బాబు తప్పులపై జగన్ విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకోవడం వల్ల ఒనగూరేది ఏమీ లేదు.పార్టీల ప్రభుత్వాలెప్పుడూ వుంటాయి. గత వైసీపీ ప్రభుత్వంలో వలె ఇప్పుడు కూడా రాష్ట్రంలో డబ్బులు లేవు.అప్పులు ఇంకా పెరిగిపోయాయి. అవసరాలు మరింత పెరిగాయి ఈ ప్రాజెక్టును భరించే శక్తి రాష్ట్ర ప్రభుత్వానికి అస్సలు లేదు.పోలవరం ప్రాజెక్టు ఖర్చును సమీక్షిస్తే స్థూలంగా రెండు రకాలు.ప్రాజెక్టు నిర్మాణ వ్యయం,భూసేకరణ,పునరావాస ప్యాకేజీలు మొదలైనవి.ఇవన్నీ కలిపి మొత్తంప్రాజెక్టు ఖర్చుగా అంచనా వెయ్యాలి.ఎప్పుడో 1930–40లోనే సర్ ఆర్థర్ కాటన్ నదులను అనుసంధానం చెయ్యమని సూచించారు.1941లో అప్పటి ప్రభుత్వ ప్రధాన ఇంజనీర్ దివాన్ బహదూర్ ఎల్.వెంకటకృష్ణయ్య అయ్యర్ గోదావరిపై పోలవరం వద్ద జలాశయాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు. 1946–47లో ప్రభుత్వ ఇంజనీర్ కె ఎల్ రావు రామ పాద సాగరం పేరుతో ప్రాజెక్టు నివేదిక ఇచ్చారు.తర్వాత చాలా ఏళ్ళ తర్వాత,అంజయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేశారు. 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వున్న సమయంలో ఈ ప్రాజెక్టుకు పునర్జన్మ ప్రారంభమైంది.2015లో జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం గుర్తించింది.డబ్బులు సంపూర్ణంగా అందుబాటులో వుంటే? ఒక సంవత్సర కాలంలోనే ప్రాజెక్టు సంపూర్ణమవుతుందని ఇంజనీరింగ్ నిపుణులు అప్పుడు అంచనా వేశారు.ప్రాజెక్టు అంచనాలు వివిధ దశల్లో మార్పులకు గురైన సంగతి తెలిసిందే.ప్రారంభంలో 16,716 కోట్లుగా ఉంది.2017–2018 సమయానికి ప్రాజెక్టు వ్యయం 55వేల కోట్లకు పైగా చేరిందని సవరించిన అంచనా. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,కేంద్ర జలసంఘం,టారిఫ్ నిర్ణయించే ఇంజనీరింగ్ కమిటీ,పోలవరం ప్రాజెక్టు అథారిటీ అందరూ ఈ వ్యయాన్ని అంగీకరించారు. తరువాతి కాలంలో అనుమతులు కూడా వచ్చాయి.ప్రాజెక్టు ప్రారంభంలో అంచనా ఒక రకం కాగా ఉన్నా,నిర్మాణ క్రమంలో ఖర్చులు మారుతుంటాయి.ఇది చాలా సాధారణమైన అంశం.దీన్ని కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. కాబట్టి,సంపూర్ణంగా కేంద్రం బాధ్యత తీసుకోవాల్సిందే.గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వున్న సమయంలో అంచనాలు పెంచారని, అనుయాయులకే ప్రాజెక్టులు కట్టబెట్టారని,కోట్లాది రూపాయలు చేతులు మారాయని,పెద్ద స్థాయిలో అవినీతి జరిగిందని వై సి పి ఇప్పటికీ ఆరోపణలు చేస్తోంది.వైసీపీ అవినీతిమయమైన పాలన అందించిందని నేడు టీడీపీ ప్రతిదాడి చేస్తోంది.ఎత్తిపోతల పేరుతోనూ ఇదే తంతు నడిచిందని విమర్శలు గత చంద్రబాబు ప్రభుత్వంపైన వచ్చాయి.అనవసరంగా ఎత్తిపోతల పేరుతో కోట్లాది రూపాయలను వృథా చేశారని,అసలు ఆ డబ్బుతోనే ప్రాజెక్టు పూర్తి చేయవచ్చునే విమర్శలూ ఉన్నాయి.వై సి పి ప్రభుత్వం వచ్చిన తర్వాత, వాళ్ళ అనుయాయులకే ప్రాజెక్టులు కేటాయించారని తెలుగుదేశం విమర్శిస్తోంది.ఈ విమర్శలు, రాజకీయాలు పక్కనే పెడితే, పోలవరం ప్రాజెక్టు సత్వరమే పూర్తి కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.గతం ప్రభుత్వం తప్పులు, ఇప్పటి ప్రభుత్వం తప్పులు,కేంద్ర ప్రభుత్వం తప్పులు అంటూ ఒకరినొకరు తప్పుల చిట్టా చదవడం వల్ల వల్ల కాలయాపన తప్ప ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదు.అవినీతి జరిగివుంటే, విచారణ నిజాయితీగా జరగాలి.దోషులకు తగిన శిక్షలు పడాలి,పడి తీరాలి కూడా.ప్రస్తుత అంశం,ప్రాజెక్టు పూర్తి చెయ్యడమే.కేంద్ర ప్రభుత్వమే చొరవ తీసుకొని, ప్రపంచ బ్యాంకు నుంచో, ఆసియన్ డెవలెప్ మెంట్ బ్యాంకు నుంచో,ఏవో బ్యాంకుల నుంచి కేంద్ర ప్రభుత్వం హామీగా ఉండి ప్రాజెక్టుకు నిధులు సమకూర్చడమే ముందున్న ప్రధాన కర్తవ్యం.ఇంతవరకూ ఎంత శాతం పని పూర్తయింది,ఎంత ఖర్చయింది,కేంద్ర ప్రభుత్వం ఎంత ఇచ్చింది,ఆ డబ్బు ఏ విధంగా ఇప్పటి వరకూ ఖర్చు పెట్టారు, ఇంకా జరగాల్సిన పని ఎంత, ఎంత ఖర్చవుతుంది, ఎంత సమయం పడుతుందనే అంశాలపై కేంద్ర –రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సమీక్ష నిర్వహించాలి.తొలిగా కేంద్ర,రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రులు,అధికారులు సమావేశమవ్వాలి.తర్వాత ప్రధాన మంత్రితో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి భేటీ అవ్వాలి.ప్రస్తుతానికి కేంద్ర– రాష్ట్ర ప్రభుత్వాల మధ్య, బిజెపి–టీడీపీ మధ్య, ప్రధానమంత్రి నరేంద్రమోదీ– ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్య స్నేహపూర్వక వాతావరణమే నడుస్తోంది.ఈ తరుణంలో ఇద్దరూ కలిసి సాగాలి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిగా కేంద్రానికి అప్పచెప్పడమే సరియైన పద్ధతి.వారు ఏ కాంట్రాక్టర్ కు ఈ ప్రాజెక్టును కేటాయించినా, బడ్జెట్ విషయం ఎంతైనా, పూర్తిగా కేంద్ర నిర్ణయానికి వదిలివెయ్యడమే వివేకమైన చర్య. ఇది తప్ప ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి ఇంకొక మార్గం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో బిజెపి తన బలాన్ని పెంచుకోవాలనే ఆలోచనలో ఉంది.ప్రత్యేక హోదా ఇవ్వలేదనే కోపం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఉంది.2019ఎన్నికల్లో బిజెపికి ఘోరమైన ఫలితాలు రావడానికి ప్రత్యేక హోదా కూడా ఒక ప్రధానమైన కారణమే.ఆంధ్రప్రదేశ్ లో బిజెపి బలపడటానికి పోలవరం ప్రాజెక్టును ఒక బలమైన ఆయుధంగా ఉపయోగించుకోవచ్చని కొందరు రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.ఈ అంశంలో అధికారంలో ఉన్న టీడీపీ,బిజెపి రాష్ట్ర నాయకులు వ్యూహాత్మకంగా ముందుకు సాగి,కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసుకోవడమే శరణ్యం.జనసేన నేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ముఖ్యభూమిక పోషించాలి.ఢిల్లీలో తనకున్న పరపతిని ప్రయోగించాలి. ఇలా చేస్తే జనసేనకు,అధినేతకు మంచి జరుగుతుంది.ఇది అనుకున్నట్లుగా పూర్తయితే కోట్లాది మంది ప్రజలతో పాటు, కూటమి మొత్తానికి ఆయా స్థాయిలలో రాజకీయమైన ప్రయోజనం నెరవేరుతుంది.అందరికీ మంచి జరుగుతుంది.

ఆహార భద్రతతోనే ఆకలి చావుల అంతం

ప్రపంచ మానవాళికి ఆహారభద్రత సమస్యగా పరిణమించింది. ఒక వైపు కరోనా మహమ్మారి మరొకవైపు పర్యావరణ సంక్షోభం దీనికి తోడు అనేక దేశాలలో అంతర్గత యుద్ధాలు వెరిసి ఆకలి చావులు పెరుగుతున్నాయి. పలు దేశాలలో కరువు కరాల నృత్యం చేస్తూ ఎంతో మందిఆకలి చావులకు బలై మరణిస్తు న్నారు.ఆక్స్ఫామ్ నివేదిక ఆకలి చావులు ప్రపంచవ్యాప్తంగా ఆకలి చావులు పెరుగుతున్నాయి. కోవిడ్ మరణాల కంటే ఆకలి చావుల సంఖ్య ప్రభుత్వాలకు సవాలుగా పరిణమించింది .ప్రపంచములో రాజకీయ అస్థిరత ఉన్న దేశాలలో ఆకలి చావులు అధికంగా ఉన్నాయని. పలుదేశాల్లో రాజకీయ సంక్షోబాలు రాజకీయ అస్తిరతర రాజ్యమేలడం వల్లపేద దేశాల్లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని కరోనా వైరస్ ప్రభావం తో పరిస్థితులు మరింత దిగజారాయని పేదరిక నిర్మూలన కోసం కృషి చేసే ఆక్స్ ఫామ్ సంస్థ బాధా కరమైన విషయాలను వెల్లడించింది. ఆకలి కారణంగా ప్రపంచంలో ప్రతి నిమిషానికి 11 మంది చని పోతున్నారని ప్రకటించింది.గత యేడాది తో పోలిస్తే ఆకలితో మరణించిన వారి సంఖ్య6 రెట్లుఎక్కువగ వుంది అని అంచనా వేసింది.ది హంగర్ ముల్టిప్లయిస్ అనే పేరుతో నివేదికను విడుదల చేసింది. 2021 ప్రకారం ప్రపంచ జనాభాలో 10% జనాభా పోషకాహారలోపముతోబాధపడుతున్నరు. 30 శాతం జనాభాకు తగిన ఆహారం దొరకడం లేదు. అదనంగా 11 కోట్ల ప్రజలు ఆకలి కోరల్లో చిక్కుకున్నారని.ప్రజా పంపిణీ వ్యవస్థ వైఫల్యం.లోప భూయిష్టమైన ఆహార భద్రత విధానంనిరుద్యోగం పెరగడం .ఆహార కొరత పెరగడం గత ఏడాదితో పోలిస్తే ఆకలితో మరణించిన వారి సంఖ్య అధికంగా ఉన్న విషయాన్ని వెల్లడించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 15 కోట్ల ప్రజలు ఆహారం లభించక ఇబ్బందులు పడుతున్నారని నమోదైంది .గత యేడాది కంటేఇది రెండు కోట్లు ఎక్కువ. కొన్ని దేశాల్లో ప్రజలు తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. అంతర్గత రాజకీయ పరిస్థితుల వల్ల ఎక్కువమంది సంక్షోభం ఎదుర్కొంటున్నారు. పోషకాహార లోపందేశములో2021,22లో 315 టన్నుల.రికార్డ్ స్థాయి ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగింది. .ఆహారధాన్యాల ఉత్పత్తిలో భారత దేశం స్వయం సమృద్ధి దశకు చేరిన పోషకాహార లోముతో బాధపడుతున్న జనాభా 2018 లో13.8 శాతం ఉండగా2020 నాటికి15.3 శాతానికి క్రమంగా పెరుగుతూ వుంది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో మిగులు సాధించినప్పటికీ నిరుద్యోగం పేదరికం వల్ల ప్రజల కొనుగోలు శక్తి ఆశించిన మేరకు పెరగలేదు.కొనుగోలు సామర్థ్యం కొరవడింది.పోషకాహారం లోపమువల్ల ఆకలి చావులు పెరుగుతున్నాయి.భారత దేశములో దాదాపు14 శాతం(,190 మిలియన్స్) ప్రజలు పోషకారం లోపముతో 5 యేండ్ల లోపు వయస్సు వున్న పిల్లలు 20 శాతం తక్కువ బరువుతో వున్నారు.52 శాతం 15బ49 యేండ్ల లోపు మహిళల్లో రక్తహీనతతో సతమత మౌతున్నారని అంచనాలు తెలుపుతున్నాయి. ప్రపంచ ఆకలి సూచీ భారత్ స్థానంలిప్రపంచ ఆకలి సూచీ ప్రకారం 2021లో 116 దేశాల్లో ఆకలి సూచికలో భారతదేశం స్థానం అట్టడుగు 101 స్థానములో వుండటం విచారకరం.2020 లో భారత్ స్థానం 94 వుండగా 2021 నాటికి 101 స్థాయికి దిగజారింది. శ్రీలంక 65 వ స్థానం బంగ్లాదేశ్ 76 వ స్థానం పాకిస్థాన్ 92 స్థానములోవుంది. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 15.5 కోట్ల మందిఆహార సంక్షోభం లో బతుకుతున్నారని .ఈ సంఖ్య గత ఏడాదితో పోలిస్తే రెండు కోట్లు ఎక్కువ అని కరోనా కారణంగా వచ్చిన లాక్ డౌన్ కూడా ఆహార సంక్షోభానికి కారణమైందని అధ్యయనంలో తేలింది.. కరోనా కారణంగా ఆర్థిక వ్యవస్థ పతనం కావడం ఆకలి చావులకు కారణంగా పేర్కొంది .అఫ్ఘనిస్తాన్ " దక్షిణ సూడాన్ సిరియా యేమన్ లాంటి యుద్ధ సంక్షోభాలు వున్నదేశాలలో ఆకలి చావుల తీవ్రత ఎక్కువగాఉందని ఆక్స ఫామ్ సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది.ప్రతిరోజు 5 లక్షల మందికి తిండి దొరకని పరిస్థితి ప్రపంచంలో నెలకొని వుందని అధ్యయనాలు తెలుపుతున్నాయి.ఆకలి విప్పత్తు ఇలాగే కొనసాగకుండ ప్రభుత్వాలు సత్వర చర్యలు చేపట్టాలి. ఆకలిపై పోరాటం చేస్తున్న సంస్థలకు

అవసరమైన సహాయం అందించాలని .ఆకలితో అలమటిస్తున్న వారికి సహాయంచేరువయ్యేలా చూడాలని ఆకలిని తగ్గించడానికి యున్ చేస్తున్న ప్రయత్నాలకు నిధులు సమకూర్చాలని ప్రపంచ దేశాలకు పిలుపు నిచ్చింది. గ్లోబల్ వార్మింగ్ పర్యావరణ సంక్షోభాలు ప్రకృతి విప్పత్తులు మరియు కరోనా మహమ్మారి ప్రపంచంలో సంభవిస్తున్న ఆర్థిక పరిణామాలు ప్రపంచం లో ఆహారపదార్థాల ధరలు 40 శాతం పెరుగుదలకు కారణమైంధని పేర్కొంది. ఈ ఆర్థిక స్థితి ప్రకృతి ఉప్పెన .10 లక్షల మందిని ఆకలిలోకి నెట్టివేసిందని నివేదికలో తెలిపింది.ఆయా దేశాల్లోని రాజకీయ అస్థిరత అంతర్గత రాజకీయ పరిస్థితుల వల్ల ఎక్కువ మంది ఆకలి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు.వాతావరణ విప్పత్తుల వల్ల5'20 లక్షల మంది కటిన పేదరికంలో కి నెట్ట వేయ బడ్డారు.కొన్ని దేశాలలో జరుగుతున్న అంతర్గత యుద్దాలు ఒక వైపు కరోనా మహమ్మరి విజృంభణ మరో వైపు ప్రపంచ దేశాలకు సవాల్ గ పరిణమించింది. ప్రపంచ.వ్యాప్తంగా సైనిక సామర్థ్యాన్ని పెంచుకునేందుకు తమ తమ బలగాల పటిష్టతకు కోసం 5100 కోట్ల డాలర్లు కర్చు చేశాయనీ ఆక్స్ఫామ్ నివేదిక తెలిపింది.ఇది ప్రపంచంలో పేదల ఆకలి తీర్చడానికి ఐక్యరాజ్య సమితికి ఖర్చు చెయ్యాలనుకున్నా దాని కన్నా 6 రేట్లు ఎక్కువని ఆక్స్ఫామ్ సంస్థ వెల్లడించింది. అంతర్గత యుద్దాలు ఉగ్రవాదం విచ్చిన్న కర పరిస్థితులు ఆహార సంక్షోభానికి శాపంగా పరిణమించాయని అక్స్ ఫామ్ సంస్థ తెలిపింది. రాజకీయ సంక్షోభాలు పేదరికం అంతర్గత రాజకీయ సంక్షోభాలు వల్ల ప్రజలు పేదవాళ్ళు అవుతున్నారని యుద్ధాల వల్ల పేదలు నష్టపోతున్నారని నివేదికలో వెల్లడించింది. ధనిక దేశాలు ఐక్య రాజ్య సమితి ద్వార ఆకలిచావులు ఎక్కువగా వున్నదేశాల్లోని ప్రజలకు ఆర్థిక సహాయం అందించాలని ఆక్స్ఫామ్సంస్థ సూచించింది ఈ సూచనసుమన్నించి మానవతా దృక్పథంతోఆకలి చావులను అరికట్టే కార్యాచరణకు ధనిక దేశాలు పూనుకొంటాయని ఆశిద్దాం. సుప్రీం కోర్టు సూచన ఆహారభద్రత ప్రభుత్వం ప్రజలకు ఆహార భద్రత కల్పించడం ప్రాథమిక బాధ్యత అన్న సుప్రీం కోర్టు సూచన పాటించాలి.భారత దేశంలో ఇక ముందు ఆకలి చావులు ఉండకూడదని. ప్రజల సంక్షేమంప్రభుత్వాల రాజ్యాంగపరమైన బాధ్యత అని.కమ్యూనిటీ కిచెన్లపై ప్రణాళిక రూపొందించి వెంటనే రిపోర్ట్ఇవ్వాలని దేశ అత్యున్నత ధర్మాసనం సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.ఇక నుంచి ఆకలి చావులు అనే మాట వుండకూడదని దీని కోసం కేంద్రం ఎటువంటి ప్రణాళికలు అమలుచేస్తున్న ది వెంటనే తెలుపాలని సుప్రీం కోర్టు సూచించింది. ప్రజా సంక్షేమం రాజ్యాంగ పర మైన బాధ్యత. కమ్యూనిటీ కిచెన్ ల పై 3 వారాల్లోగా ప్రణాళిక రూపొందించి కోర్టు కు అంద చెయ్యాలని సూచించింది. ఇది కేంద్రానికి చివరి అవకాశం అని .ఆకలి చావులు శాశ్వతంగా నిర్మూలనకు దేశ వ్యాప్త ప్రణాళిక వుండాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయం తీసుకోవాలని సిజేఐ నేతృత్వంలో జస్టిస్ బోపన్న హిమాకొహిలి తో కూడిన త్రిసభ్య ధర్మాసనం అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ కు సూచించింది. ఆకలితో అల్లాడుతున్న ప్రజలు నివసించే ప్రాంతాలు గుర్తించి వారి కి సకాలములో ఆహార ధాన్యాలు అందించాలని ఆకలితో ఎవ్వరూ చనిపోకూడదని సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ ఏస్ వి రమణ అభిప్రాయపడ్డారు. ఎన్నికల వేళ కమ్యూనిటీ కిచెన్లను ప్రకటించిన కేంద్రం కార్యాచరణకు ఉపక్రమించాలని ఆకలిని ఎదుర్కోవడానికి జాతీయస్థాయిలో మోడల్ స్కీమ్ ఏర్పాటు చెయ్యాలని సూచించింది. మంగళ వారంనాటి విచారణ సందర్భంగా ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ఎస్వీ రమణ నేతృత్వంలో ధర్మాసనం ప్రభుత్వాల తీరు పైతీవ్ర అసహనంవ్యక్తం చేసింది.ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత చట్టాన్ని అమలు చెయ్యాలి. ఆహారభద్రత అంటే బియ్యం గోధుమలు ఇవ్వడంకాదు. దారిద్ర్యరేఖకు కింద.వున్నవారికి పౌష్టికాహారం అందించడం.అప్పుడే పేద వర్గాలలో ఆహార భద్రత ఏర్పడుతుంది. ఆహార వ్యవసాయ సంస్థ ప్రకారం ప్రజలు ఆరోగ్య దాయక జీవితాన్ని పొందేందుకు అవసరమైన తగినంత సురక్షిత పౌష్టికాహారం ప్రజలందరికీ అందించాలి.అన్ని కాలాల్లో ఆర్థికంగా భౌతికంగా అందుబాటులో ఉంచడముతో పాటుప్రతి వ్యక్తి సురక్షితమైన పౌష్టికాహారాన్నీ కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత కలిగి వుండాలి. శరీరానికి తోడ్పడే మాంసకృతులు విటమిన్స్' మినరల్స్ వంటి పౌష్టికాహారం అందరూ పొందాలి.నేటికి దేశ జనాభాలో 14 శాతం అల్పపౌష్టికాహారం తో బాధపడుతున్నారు. 15 45 వయసులో వున్న మహిళలు 34–7 శాతం రక్త హినతతో బాధపడుతున్నారు. గర్భిణీల్లో రక్త హీనత తక్కువ బరువుతో శిశుజననాలుపౌష్టికాహార సంక్షోభానికి సంకేతాలు అని ప్రముఖ ఆర్థిక వేత్త "జీన్ డ్రిజ్" అభిప్రాయపడ్డారు.పిల్లలకు మధ్యాహ్నం భోజనం అందించాలి.ప్రభుత్వ పంపిణీ విధానం ద్వారాపేదలకు ఆహార ధాన్యాలు సబ్సిడీ ధరలకు సరఫరా చేయాలి. అంగన్వాడీ పిల్లలకు పోషకాహారం సరఫరా చేయాలి. అణగారిన వర్గాలకు గిరిజనులకు మురికి వాడల్లో నివసించే వారికి ప్రభుత్వ పంపిణీ విధానం ద్వారా ఆహార ధాన్యాలు అందజేయాలి.ఆర్థిక వ్యవస్థలో ఉపాధి అవకాశాలు విస్త రించాలి. కొద్ది మందికిమాత్రమే జీవనోపాధి గౌరవప్రదమైన జీవితం అవకాశాలు వుండడం సరైంది కాదు. ఉపాధి ఉత్పత్తి ఉత్పాదకత ఆదాయ సృష్టి జరగాలి. జీవనోపాధి ఆహారభద్రత కలిపించాలి. జాతీయ ఉత్పత్తిపంపిణీ పథకం అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి .ఆహారాన్ని వృథా చేయకుండా ఆకలితో ఉన్న వారిని గుర్తించి వారికి ఆహారం అందించాలి. పేదలకు పోషకాహారం ఆరోగ్య సేవలు ఉచిత విద్యా అందించాలి .ఆహార భద్రత చట్టాలను సమర్థవంతంగా అమలు చెయ్యాలి. పాలనలో పారదర్శకత జవాబుదారీతనం బలోపేతం కావాలి.సుపరిపాలన పేదల ముంగిట్లోకి అందిం చాలి. సామాజిక భద్రతకు తగిన వ్యవస్థలు అమలులో ఉన్న అణగారిన వర్గాలకు చెందిన వారికి సదుపాయాలు అందడం లేదు సామాజిక భద్రత పథకాలను సవ్యంగా అమలు చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలి. పట్టణ ప్రాంతాల్లో కమ్యూనిటీ కిచెన్స్ ఏర్పాటు చేయడం గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ పంపిణీ విధానం ద్వారా ఆహార ధాన్యాలు అందజేయాలి అలాగే సెలవుల్లో కూడా మధ్యాహ్నం భోజనం చేయాలివనరుల సమాన పంపిణీపై జాతీయ స్థాయిలో చర్చలు జరగాలి.ప్రభుత్వ పాలకులు పాలనా యంత్రాంగం రాజకీయ పార్టీలు చేయవలసింది ఆకలిచావుల మీద చర్చించకుండా ఆకలిని తీర్చే ప్రణాళికలతో పోటీ పడాలి. చర్చలతో కాలాన్ని వృథా చేయొద్దు . పేదలకుఉచితఆరోగ్య సేవలు అందించాలి.ప్రజలకు అందుబాటులో ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చెయ్యాలి.అందరికీ ఆరోగ్యం ఉచిత విద్య ఉపాధి కల్పన స్వయం ఉపాధి అవకాశాలను విస్తృత పరచాలి. వ్యవసాయ రంగంలో స్వావలంబనగ్రామీణాభివృద్ధి చిన్న లఘు పరిశ్రమల స్థాపన అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చెయ్యాలి ఉపాధి హామీ పథకం అమలు చేయడం మౌలిక సదుపాయాలు కల్పన ఆదాయ సృష్టి జీవన ప్రమాణాలపెరుగుదలతో ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ఉత్పాదకత పెరిగి వృద్ధి అభివృద్ధి తో జాతియాదయ అభివృద్ధికి దోహదపడే సూక్ష్మ.స్థూల విధానాలు ఆర్థిక ప్రణాళికల అమలుతో వ్యవసాయ పారిశ్రామిక సేవా రంగాలలో ఆత్మనిర్భరత కేంద్ర బిందువుగ ఆహార భద్రత వ్యవస్థ పరిపుష్టికి దీర్ఘకాలిక కార్యాచరణ వ్యూహాలతో బహుముఖ చర్యలతో ఆకలి చావులు లేని స్వయం స్వమృద్ధభారత్ ఆవిర్భానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశిద్దాం.

నేదునూరి కనకయ్య

తెలంగాణ వాతావరణం..మాదిరెడ్డి సులోచన రచనా నేపథ్యం

తెలుగునాట నవలల్ని విశేషంగా చదివింపచేసే అలవాటు చేసిన రచయితల్లో మాదిరెడ్డి సులోచన ఒకరు. ఆనాడు కాల్పనిక ప్రభావంతో రచనలు చేసిన వారిలో ఆమె ఒకరు. ఊహాజనిత చిత్రణ కంటే వాస్తవిక జీవిత చిత్రణకు ప్రయత్నించారు. ప్రేమలు, పెళ్ళిళ్ళు కంటే కుటుంబ జీవితానికి ప్రాధాన్యం ఇచ్చింది. ఉత్తమ ఉపాధ్యాయిని, ఉత్తమ కథా రచయిత్రి అవార్డులు పొందారు.తెలంగాణ రచయిత్రుల సాహిత్య ప్రస్థానంలో మాదిరెడ్డి సులోచన ఒక మైలురాయి. ఆచార్య పాకాల యశోదారెడ్డి తరువాత తెలంగాణ పలుకుబడి, తెలంగాణ స్థానీయతను రచనల్లో చూపించిన రచయిత్రి మాదిరెడ్డి. మారుతున్న కాలంలో మారని విలువలను తెలియ జెప్పడంతో పాటు స్త్రీలను చైతన్యవంతులను చేసే ధ్యేయంతో నవలా యజ్ఞం సాగించిన రచయిత్రి మాదిరెడ్డి సులోచన. సమాజం విధించే కుహనా కట్టుబాట్లు, ఆచారాలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని, జీవితాలను తీర్చిదిద్దుకున్న పాత్రలు మాదిరెడ్డి నవలల్లో కనిపిస్తాయి. అలాగే, మార్పులకు లోనవుతున్న ఆర్థిక విధానాలతో ప్రభావితమైన సామాజిక విలువలు, ఆ క్రమంలో విపరీత మైన సంఘర్షణలకు లోనైన స్త్రీల జీవితాలకు కూడా సులోచన నవలలు అద్దం పడతాయి. సమాజంలో ఎన్ని మార్పులు వచ్చినా, ఎన్ని తరాలు మారినా, మారని మానవ నైజాలు, ప్రవృతులూ, ప్రేమ , ద్వేషం, స్వార్థం లాంటివి మాదిరెడ్డి సులోచన నవలలో స్పష్టంగా కనిపిస్తాయి. అర్థ శతాబ్ది క్రితం, తెలంగాణ వాతవరణం, మానవ సంబంధాలూ కలిపి చక్కనైన కుటుంబ కథా నవలలను వ్రాశారు. ఆమె నవలలలో ఎక్కువగా మధ్య తరగతి కుటుంబాలలలో ఎదురయ్యే సమస్యలు కనిపిస్తూ వుంటాయి. మన చుట్టూ వుండే వాతావరణం ప్రతిబింబిస్తూ వుంటుంది. ఆ నవల చదువుతూ వుంటే ఇది ఎక్కడో మనమధ్యే జరిగిందే అన్నట్లు అనుభూతిని కలిగిస్తుంది. మాదిరెడ్డి సులోచన (26.10.1935 – 16.2.1983) మహబూబ్ నగర్ జిల్లా శంషాబాద్ లో 1935 అక్టోబర్ 26న ఒక భూస్వామ్య కుటుంబంలో మామిడి రామకృ

ష్ణారెడ్డి, మాణిక్యమ్మ దంపతులకు జన్మించారు.ఆ రోజుల్లో దొరలు, దేశముఖ్ ల ఇళ్ళల్లోని ఆడపిల్లలు ఘోషా పాటించడం వల్ల సులోచన ప్రాథమిక విద్యను ఇంట్లోనే పూర్తి చేసుకున్నారు. కొంతకాలం ఆర్య సమాజ్ గురుకుల పాఠశాల, బేగం పేటలో చదువుకుని మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. రాజ బహదూర్ వెంకట్రామిరెడ్డి కళాశాల, నారాయణ గూడలో బి.ఎస్సీ డిగ్రీ చదివారు. భువనగిరి, నల్గొండ జిల్లా వాస్తవ్యులైన మాదిరెడ్డి రామచంద్రారెడ్డితో 1952లో వివాహం జరిగింది. వివాహం తర్వాత భర్త ప్రోత్సాహంతో ఉన్నత విద్యను అభ్యసించారు. అలా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి బి.యిడి ఎం.ఎ., ఎం.యి.డి పూర్తి చేశారు.తర్వాత మాదిరెడ్డి సులోచన ఉపాధ్యాయవృత్తిలో చేరి 1971 వరకు సుమారు పది సంవత్సరాలు కెమిస్ట్రీ ఉపాధ్యాయినిగా సెయింట్ జాన్స్ హైస్కూలులో పనిచేశారు. బోధనను తన వృత్తిగానే కాక ప్రవృత్తిగా కూడా మలచుకున్న ఉత్తమ పాటు ఇథియోపియా, జాంబియా దేశాలకు వెళ్ళి అక్కడ కూడా కొంతకాలం ఉపాధ్యాయినిగా పనిచేశారు. 1965 లో ' జీవనయాత్ర ' పేరుతో ప్రారంభమైన ఆమె నవలా ప్రస్థానం తరంగాలు , కలహంస, అంద గాడు, అపురూప , నాగ మల్లికలు, సంధ్య, శిక్ష, పూల మనసులు, మిస్టర్ సంపత్ ఎంఎ, లాహిరి, సజీవ స్మృతులు, స్నేహ ప్రియ, రాలిన రేకులు, నవతరం, ఎంత ఘాటు ప్రేమయో, పంతులమ్మ, వారసులు, కలకాదు సుమా, వంశాంకురం, అందని పిలుపు, నెలవంక, బిందు పథం, సుప్రియ, గడ్డితినే మనుషులు, మరో ప్రేమకథ, గాజు బొమ్మలు, ప్రేమ పంజరం, అపరంజి, సంసార నౌక, పుణ్య పురుషులు, ఋతుచక్రం, చిగురాకులలో చిలకమ్మ, మీరైతే ఏం చేస్తారు, ఆశయాల ఆఖరి మెట్టు, అధికారులు – ఆశ్రిత జనులు, సంధ్యారాగం, గెలుపు నాదే, అభినేత్రి, ఇల్లు కట్టి చూడుపెళ్ళి చేసి చూడు, శ్రీనిలయం, సృష్టిలో తియ్యనిది లాంటి 72 నవలలతో పాటూ దాదాపు 150 కథలు, 21 నాటికలు, 10 ఏకాంకికలు రాశారు. వీరి రచనలు ఆనాటి దిన, వార, మాస పత్రికల్లో ప్రచురిత మయ్యాయి. ఆమె రచించిన 10 నవలలు మేన కోడలు, ప్రేమలు – పెళ్ళిళ్ళు, ఈ కాలం పిల్లలు, ఈ తరం మనిషి , కళ్యాణి, కలవారి సంసారం, చందమామ, తరం మారింది మొదలైనవి సినిమాలుగా నిర్మించ బడ్డాయి. 1977 లో తరం మారింది సినిమాకు నందిఅవార్డు లభించింది. ఆమె రచనలపై అనేక పరిశోధనలు జరిగాయి. 1965 నుండి రచనలు ప్రారంభించిన మాదిరెడ్డి సులోచన 1983 ఫిబ్రవరి 16న అకాల మరణం చెందే వరకు రచనను కొనసాగించారు. గృహలక్ష్మి నవలకు 1978లో స్వర్ణ కంకణము లభించింది. ఉత్తమ ఉపాధ్యాయిని, ఉత్తమ కథా రచయిత్రి అవార్డులు పొందారు. దాదాపు రెండు దశాబ్దాలపాటు విభిన్న సామాజిక సమస్యలను ఇతివృత్తంగా చేసుకొని నవలలు వ్రాసి ఆంధ్ర పాఠకుల హృదయాలలో చిర స్మరణీయంగా నిలచి పోయిన మాదిరెడ్డి సులోచన 1984లో ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలిన దుర్ఘటనలో మరణించారు.

రామ కిష్టయ్య సంగనభట్ల

ఆనందంగా ఉండాలనుకుంటున్నారా?

ఆనందంగా ఉండాలనుకుంటున్నారా? మన మనసు ప్రశాంతంగా ఉంచుకుంటే మన ఇల్లు మనల్ని నమ్ముకున్న ఇంట్లో వాళ్ళు ప్రశాంతంగా ఉంటారు ముందు ఇప్పటికే మన మనస్సుల్లో ఉన్న చెత్త.. మన ప్రవర్తనలో ఉన్న చెడు అలవాట్లు జాగ్రత్తగా నేర్పుగా ఓర్పుగా అవతల పారేయాలి..... వదిలించుకోవలసిన ఈ చెత్త ఏమిటో చూద్దాం....... 1. పనికిమాలిన మరియు ఇబ్బంది పెడుతున్న బంధాలను, బంధుత్వాలను మనసులోంచి బయటపడేయండి: అదేమిటండి? అంత మాట అనేసారు అని మీకు అనిపించవచ్చు. కాని తప్పదు . మనకు చికాకులు తెప్పిస్తూ మన ఆనందాన్ని హరించి వేస్తూన బంధాలు .. స్నేహాలు మనసులోంచి బయట పడేయండి. ఎంతకు మారని వారిని మారుతారని ప్రయత్నించడం..... మనం ఎంత సర్దుకుపోతున్న పోనీలే మన రక్తసంబంధం స్నేహ సంబంధం అని వదిలేస్తున్నా కూడా వాళ్ళ తప్పులు ఎన్ని ఉన్నా కానీ మన తప్పుల్ని ప్రధానంగా చూపిస్తూ, మన గురించి నలుగురికి చెడు ప్రచారం చేసేవారిని పట్టుకొని వేలాడటం వలన మన ఆనందం ఆవిరై పోతుంటుంది. మన కన్నా మనకి ఎవరూ ముఖ్యం కాదు... అటువంటి వారు ఫేస్ బుక్ స్నేహితులైన, వాస్తవ ప్రపంచం లోని స్నేహితులైన, బంధువులైన, రాబందువులైన జాగ్రత్త గా పరిశీలించి ఒకటికి రెండు సార్లు ఆలోచించి సెలెక్ట్ చేసి డిలిట్ బటన్ నొక్కండి.. ఆనందాన్ని కాపాడుకోండి...
2. ఒత్తిడి కి దూరంగా ఉండండి: జీవితం ప్రెషర్ కుకర్ కాదు. ప్రతీ చిన్న విషయానికి పెద్ద విషయానికి తీవ్ర ఒత్తిడికి లోనవడానికి.... ఒత్తిడికి లోనైతే ఆనందమే కాదు ఆరోగ్యం కూడా అటక ఎక్కుతుంది. మనం ముందు ఉంటేనే కదా... ఆయా పనులు అయ్యేవి లేనివి చూడటానికి... జరిగేవి ఎలాగు జరగక మానవు..... కాబట్టి ప్రతీ విషయానికి తీవ్రంగా స్పందించి ఒత్తిడి తెచ్చుకొనే తత్వాన్ని వీలైనంత త్వరలో తుడిచి అవతల పారేయండి
3. ఆనందాన్ని, ఆరోగ్యాన్ని ఇబ్బంది పెట్టె చెడు అలవాట్లకు స్వస్తి చెప్పండి: అతి నిద్ర కాని, బద్ధకం గాని, సోమరితనం గాని, అతి స్నేహాలు గాని, ఫేస్ బుక్ గాని, చాటింగ్ కాని, బాతాఖానీలు గాని , విండో షాపింగ్ కాని , ఇలా ఏవైనా మీకు ఇబ్బంది పెడుతూన అలవాట్లు తాత్కాలికంగా మీకు ఆనందం కలిగిస్తున్న శాశ్వతంగా తీవ్ర ఇబంది కలిగించవచ్చు. కాబట్టి ఇలాంటి చెడు అలవాట్లు ఏమిటో గుర్తించి ఫినాయిల్ వేసి కడిగి అవతల పారేయండి......4. ప్రతి ఒక్కరినీ సంతృప్తి పరచాలని ప్రయత్నించకండి: భగవంతుడు ఈ జీవితాన్ని మనకి కానుకగా ఇచ్చాడు. ఆనందంగా జీవిస్తూ నలుగురినీ ఆనందంగా ఉంచడం మంచిదే కాని అందరినీ సంతృప్తి పరచడం వలన మనం ఆనందంగా ఉంటాం అనుకోవడం కన్నా మూర?త్వం మరొకటి ఉండదు. ఆత్మ సంతృప్తిని మించిన ఆనందం ఎక్కడా ఉండదు. కాబట్టి ప్రతి ఒక్కరిని ఆఖరికి ఇంట్లో పనిమనిషిని, వాచ్ మేన్ ని ఆఫీస్ లొ బాస్ ని, కొలీగ్స్ ని, బంధువుల్ని అందరినీ సంతృప్తి పరుస్తూ జీవించాలనే మీ మహా యజ్ఞం మీద చన్నీళ్ళు పోసి హాయి గా ఉండండి. 5. ఎవరో అపార్థం చేసుకున్నారు సరిగా అర్థం చేసుకోలేదు అనే భావాన్ని విడిచి పెట్టండి: ఉదాహరణకి మీరు కొరియా లేదా జపాన్ సినిమా చూసారు .. మీకు ఒక్క ముక్క అర్థం కాలేదు. అది ఎవరి తప్పు ఆ సినిమా డైరెక్టర్ దా, హీరో దా, లేదా ఆ సినిమా ఆడుతున్న థియేటర్ దా? ఆ భాష రాకుండా చూసిన మనదే కదా ! అంటే ఎవరో గాడిద మనల్ని సరిగా అర్థం చేసుకోలేక ఓండ్ర పెడుతుంటే ఆ తప్పు ఎవరిదీ. అదేంటండి గాడిద అనేసారు అంటారా ? సారీ గాడిదను అవమాన పరిచినందుకు...... వాళ్లకు మనం అర్థం కాక పోతే మంచి డిక్షనరీ కొనుక్కొని నేర్చు కోమనండి.... ఎవరో అపార్థం చేసుకున్నారని ముక్కు చీదు కొని ఏడుపు మొదలెట్టవద్దు..... ముందు మొహం కడుక్కొని అద్దంలో మీ ముఖారవిందాన్ని



ఆనందించండి.6. ఎవరిని అనవసరంగా అనుకరించవద్దు.: మీరు మీరే..... ఎవరినుం డైనా ప్రేరణ పొందండి తప్పు లేదు కాని పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్టు గుడ్డిగా ఎవరినీ అనుకరించడానికి ప్రయత్నించవద్దు. ఎందువలన అంటే ఒకరిని అనుసరించాలని లేదా ఒకరిలా ఉండాలని ప్రయత్నిస్తే అది లేని పోనీ తలనొప్పులకు దారి తీస్తుంది. 7. ఎవరిని విపరీతంగా ద్వేషించవద్దు అలా అని ఎవరిని విపరీతంగా ప్రేమించవద్దు: అతి సర్వత్రా వర్జయేత్ .. ద్వేషం అనర్థదాయకం. ఎవరు పూర్తిగా మంచి వారు ఉండరు అలా అని పూర్తిగా చెడ్డ వారు ఉండరు. పరిస్థితులు బట్టి వారి అవసరాల బట్టి వారి హోదా బట్టి వారి పరిస్థితి బట్టి రకరకాలు గా మారు తుంటారు..8. జరిగిపోయిన దానికి , జరగబోయే దానికి ప్రాధా న్యత ఇవ్వవద్దు. మన ఆనందాన్ని హరించేవి గతం గురించి పశ్చాతాపం మరియు భవిష్యత్తు గురించి ఆందోళన. మన ఆలోచనల్లో 65 శాతం గతం గురించి 30 శాతం భవిష్యత్తు గురించి ఉంటాయట. అంటే కేవలం 5 శాతం వర్తమానం గురించి ఆలోచిస్తా మన్నమాట.

సేనాధిపత్యం రమేష్

పూజకి మెరిట్ స్కాలర్‌షిప్ చెక్కును అందజేసిన చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు

ఐరాల , అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక): జిల్లా పోలీస్ కార్యాలయములోని కాన్ఫరెన్స్ హాల్ నందు తమ చదువులో 75% ప్రతిభ కనబరిచిన పూజ సన్నాఫ్ వినాయకం హెూం గార్డ్స్ మెరిట్ స్కాలర్‌షిప్ చెక్కును ఎస్పీ అందజేసారు. ఈ సందర్భముగా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల విద్యకు ప్రోత్సాహం కల్పించడం, వారి భవిష్యత్తు పురోగతికి సహకరించడం ప్రధాన లక్ష్యం అని హెూమ్ గార్డ్స్ తమ కుటుంబాన్ని, పిల్లలను ఉత్తమమైన విధంగా నడిపించడానికి ఎంతో కష్టపడుతున్నారని, వారి పిల్లల విద్యాభ్యాసానికి పునాది వేయడం వలన సంతోషంగా ఉందని తెలిపారు.

హెూమ్ గార్డ్స్ వంటి సిబ్బంది సమాజంలో శాంతి భద్రతలను కాపాడడంలో, ప్రజలకు అండగా నిలవడంలో ఎంతో కృషి చేస్తున్నారు. వారికి సంబంధించిన కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా పిల్లలకు విద్యకు ప్రోత్సాహం ఇవ్వడం వారి త్యాగానికి, సేవకు గౌరవం తెలియజేయడమేనని ఎస్పీ పేర్కొన్నారు. ఈ స్కాలర్‌షిప్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, విజ్ఞానం మరియు ప్రతిభను పెంపొందించుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ ఆర్.శివానంద కిషోర్, ఏ.ఆర్ డి.ఎస్పీ మహబూబ్ బాష, ఎస్.బి. ఇన్స్పెక్టర్ భాస్కర్, ఆర్.ఐ. అడ్మిన్ సుధాకర్, ఆర్.ఐ. ఎం టి ఓ భాస్కర్ మరియు హెూం గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయండి

అధికారులకు టీటీడీ జేఈవో ఆదేశం

తిరుపతి,అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) :28వ తేది నిర్వహించనున్న టీటీడీ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్(టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు) ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని టీటీడీ జేఈఓ (విద్య,ఆరోగ్యం) శ్రీమతి గౌతమి అధికారులను ఆదేశించారు. శుక్రవారం టీటీడీ పరిపా లన భవనంలో సంబంధిత అధికారులతో జేఈవో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ తిరుమలలోని ఎస్వీ హైస్కూల్, తిరుపతిలోని ఎస్.జీ.ఎస్. హైస్కూల్ లో ఎన్నికల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరుమలలో పని చేసే ఉద్యోగులు ఎస్వీ హైస్కూల్ లో, తిరుపతి, ఇతర ప్రాంతాల్లో పని చేసే ఉద్యోగులు ఎస్.జీ.ఎస్ హైస్కూల్ లో ఓటు హక్కు విని యోగించుకోవాలన్నారు. దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ లో ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాల న్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోవచ్చని చెప్పారు. ఓటు వేసేందుకు వచ్చే ప్రతి ఉద్యోగి తమ ఒరిజినల్ ఐడీ కార్డు తప్పనసరిగా తీసుకు రావాలని అన్నారు. ఎన్నికల కేంద్రంలోకి సెల్ ఫోన్లు అనుమతించబడవనీ, సెల్ ఫోన్ల డిపాజిట్ కు ప్రత్యేక డిపాజిట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా విద్యుత్ శాఖ అధికారులు జనరేటర్లు, మైకులను అందుబాటులో ఉంచుకుని పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. విజిలెన్స్ విభాగం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని సెక్యూరిటీ గార్డులతో పాటు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అలాగే టీటీడీ ఐటీ విభాగం, ఇంజినీరింగ్, సెక్యూరిటీ విభాగాలకు తమ విధులపై దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీమతి లక్ష్మి, ఎన్నికల అధికారి ఉమాపతి, శ్రీమతి ఝాన్సీ, వారి సిబ్బంది ,టీటీడీ వెల్ఫేర్ అధికారి ఆనందరాజు, ఎస్ఈలు మనోహరం, వేంకటేశ్వరులు, వీజీఓ సదాలక్ష్మి, హెల్త్ ఆఫీసర్ ఆశాలత,సీఎంవో Dr.నర్మద, తదితరులు పాల్గొన్నారు.

పశుగణన రైతులకు శ్రేయోదాయకం

చౌడేపల్లి,అక్టోబర్25(ఆంధ్రపత్రిక): పశుగణన రైతులకు శ్రేయోదాయకమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి(చిట్టి)అన్నారు. శుక్రవారం స్థానిక పశువైద్య కార్యాలయ ఆవరణలో 21వ అఖిలభారత పశు పోషణ గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఫిబ్రవరి 28 2025 వరకు మండల వ్యాప్తంగా పశుగణన జరుగుతుందన్నారు. ఇంటి వద్దకు వచ్చే అధికారులకు రైతులు తమ వద్ద ఉన్న ఆవులు, గేదెలు, కోళ్లు, గొర్రెలు, కుక్కలు, పందులు, తదితర జీవాలను గురించి వారికి వివరించాలన్నారు. దీనివల్ల ప్రభుత్వ బడ్జెట్లో నిధులు కేటాయింపు ఉంటుందన్నారు. అంతేకాకుండా పశువులకు అవసరమయ్యే మందులు వ్యాధి నిరోధక మందుల కేటాయింపు సులభతరం అవుతుందన్నారు. రైతులందరూ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. పశుగణన అయిన తర్వాత సంబంధిత స్టిక్కర్లను రైతుల ఇండ్లకు అతికించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి పవన్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, చిన్ని, సుదర్శన్ రెడ్డి, పశువైద్య సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాడి రైతులను ఆర్థికంగా పురోగతి తీసుకురాడమే ప్రభుత్వ లక్ష్యం

పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

బంగారుపాళ్యం,అక్టోబర్25(ఆంధ్రపత్రిక): చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలో రైతులకు ప్రధాన ఆదాయ వనరులుగా ఉన్న పశు సంపదను మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పూతలపట్టు శాసనసభ్యులు మురళీ మోహన్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం మండలంలోని నల్లగాంపల్లె గ్రామంలో పశుగణన కార్యక్రమంను మండల నాయకులు,అధికారులతో కలిసి పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ ప్రారంభించారు. అనంతరం అక్కడే నిర్వహించిన గోపూజలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు పశుసంపద ప్రధాన ఆదాయ వనరులుగా ఉందని, ముఖ్యంగా భూమి లేని రైతులు పశుసందపై ఆధారపడిన జీవనం సాగిస్తున్నారని, రైతులు ఆర్థికంగా పురోగతి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని, రైతులకు అవసరం అయ్యే విత్తనాలు, పరికాలను సబ్సిడీ క్రింద అందిస్తూ పాడి రైతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల పార్టీ అధ్యక్షులు ఎన్.పి. జయప్రకాష్ నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి జనార్థన్ గౌడ్,బుసా నాగరాజ గౌడ్, క్లస్టర్ ఇంఛార్జ్ ధరణీ నాయుడు, ఎన్.పి జయచంద్ర నాయుడు, ఎన్.పి.రాధాకృష్ణ,హేమచంద్ర నాయుడు,మండల అధికారులు,మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

27న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ

తిరుపతి,అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) : శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అక్టోబరు 28 నుండి 30వ తేదీ వరకు జరగనున్న పవిత్రోత్సవాలకు అక్టోబరు 27వ తేదీన సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు. పవిత్రోత్సవాల్లో మొదటిరోజైన అక్టోబరు 28వ తేదీన ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, సాయంత్రం 6.30 గంటలకు పవిత్రప్రతిష్ఠ నిర్వహించనున్నారు. రెండో రోజు అక్టోబరు 29వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు పవిత్ర సమర్పణ చేస్తారు. చివరిరోజు అక్టోబరు 30వ తేదీ రాత్రి 7 గంటలకు పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. పవిత్రోత్సవాల సంద ర్భంగా మూడు రోజుల పాటు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అదేవిధ ంగా ప్రతిరోజు సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్ల వీధి ఉత్సవం నిర్వహిం చనున్నారు. వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయినా యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో వేదపఠనం, ఆలయశుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

గువ్వల రమేష్ రెడ్డిని సన్మానించిన క్రీడాకారుడు

చౌడేపల్లి,అక్టోబర్25(ఆంధ్రపత్రిక): తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి)ని స్థానిక ఉన్నత పాఠశాల క్రీడాకారులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో జరుగుతున్నటువంటి ఎస్ జి ఎఫ్ అండర్ 17 కబడ్డీ బాల బాలికల కబడ్డీ పోటీలలో జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఇందుకుగాను స్థానిక జిల్లా ఉన్నత పాఠశాల వేదికగా మారింది. దీనికి కారకులైన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గువ్వల రమేష్ రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రస్థాయిలో జరిగే కబడ్డీ పోటీలకు చౌడేపల్లి ఉన్నత పాఠశాల నుంచి సుమతి, అపర్ణ, హేమావతి, శివకేశవలు, ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఉన్నత పాఠశాలలో ఎంపికైన జిల్లా జట్టు రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచాలని అదే స్థాయిలో దేశంలో మంచి గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి, ఎంపీడీవో లీలా మాధవి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు మురళి, రాజేంద్ర, ఈశ్వర్, సుధాకర్, క్రీడాకారులు స్థానికులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

60 సంవత్సరాలుపై బడిన వృద్ధులు కాలిబాటలో రావద్దు

శ్రీవారి కాలిబాట భక్తులకు టీటీడీ విజ్ఞప్తి



తిరుపతి,అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) :ఇటీవలికాలంలో తిరుమలకు కాలి నడకన వస్తున్న భక్తుల్లో గుండె సంబంధిత కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని టీటీడీ పలు సూచనలు చేస్తోంది. 1. 60 ఏళ్లు దాటిన వృద్ధులు, మధుమేహం, అధిక రక్తపోటు, ఉబ్బసం, మూర్ఛ, కీళ్ల వ్యాధులు ఉన్న భక్తులు తిరుమ లకు కాలినడకన రావడం మంచిది కాదు. 2. ఊబకాయంతో బాధపడుతున్న భక్తులు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు తిరుమల కొండకు నడక దారిన రావడం శ్రేయస్కరం కాదు. 3. తిరుమల కొండ సముద్ర మట్టానికి చాలా ఎత్తులో ఉండటం కారణంగా ఆక్సిజన్ స్థాయి తక్కువగా ఉంటుంది. కాలినడకన రావడం చాలా ఒత్తిడితో కూడుకున్న విషయం కాబట్టి గుండె సంబంధిత వ్యాధులు, ఉబ్బస వ్యాధిని తీవ్రతరం చేసే అవకాశం ఉంది కనుక భక్తులు తదనగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

4. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న భక్తులు వారి రోజువారి మందులు వెంట తెచ్చుకోవడం ద్వారా సమస్యలను నివారించవచ్చు. 5. కాలినడకన వచ్చే భక్తులకు ఏమైనా సమస్యలు ఎదురైతే అలిపిరి కాలిబాట మార్గంలోని 1500 మెట్టు, గాలి గోపురం, భాష్యకార్ల సన్నిధి వద్ద వైద్య సహాయం పొందవచ్చని తెలియజేయడ మైనది. 6. తిరుమలలోని ఆశ్విని ఆసుపత్రి, ఇతర వైద్యశాలల్లో 24×7 వైద్య సదుపాయం పొంద వచ్చు. 7. దీర్ఘకాలిక కిడ్ని వ్యాధిగ్రస్తులకు అత్యవసర పరిస్థితుల్లో తిరుపతిలోని స్విమ్స్ ఆసు పత్రిలో డయాలసిస్ సౌకర్యం అందుబాటులో ఉంది. తిరుమలకు కాలినడకన రాదలచిన భక్తులు పై సూచనలను తప్పనిసరిగా పాటించి సహకరించ వలసినదిగా టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

కల్లూరు సమీపంలో ఏనుగులు గుంపు సంచారం



కల్లూరు, అక్టోబర్ 25(ఆంధ్రపత్రిక): పులిచెర్ల మండలం కల్లూరు. పులిచెర్ల రోడ్డులో ని గుట్ట కింద దళితవాడ వద్ద శుక్రవారం ఉదయం ఏనుగులు రావడంతో గ్రామస్తులు భయంతో వణికిపోయారు. ఏనుగులు అటవీ ప్రాంతం నుంచి ఉదయమే రోడ్డుపైన ఉండడంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున శబ్దాలు చేయడంతో అవి సమీపంలోని మామిడి తోటలోకి వెళ్లాయి .సమాచారం అందుకున్న కల్లూరు సిఐ సూర్యనారాయణ, ఎస్సై వెంకటేశ్వర్లు అటవీశాఖ అధికారులు హుటాహుటిన అక్కడికి చేరుకుని ఏనుగులను అడవిలోకి మళ్లించడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. గ్రామస్తుల సహకారంతో పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చడం, శబ్దాలు చేయడంతో ఉదయం 9 గంటల సమయంలో ఏనుగులు అడవుల్లోకి వెళ్లాయి. గతంలో పంట పొలాల్లో కి ఏనుగులు రావడం పంటలు ధ్వంసం చేయడం జరిగేది అయితే తొలి సారిగా ఏనుగులు ఉదయమే గ్రామం ముందు కనబడటం అవి 16 ఏనుగులు కావడం గ్రామస్తులు భయాందోళన చెందారు. ఏనుగులు రోడ్డుపైన ఉన్నాయని సమాచారంతో కల్లూరు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు అక్కడికి చేరుకోవడం జాతరను తలపించింది. ప్రతి ఒక్కరూ ఏనుగులను తమ సెల్ ఫోన్ లో వీడియోలో తీయడం జరిగింది.

రాహుకాల అభిషేకానికి విశేష స్పందన



చౌడేపల్లి,అక్టోబర్25 (ఆంద్ర పత్రిక): శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో నిర్వ హిం చిన రాహుకాల అభిషేకానికి విశేష స్పందన లభించింది. తెల్ల వారుజామునే ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో విశేష అభిషేకము అలంకరణ గావించారు. అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో అమ్మవారికి రాహుకాల అభిషేకం నిర్వ హించారు. అనంతరం పాత కళ్యాణ కట్ట భవనంలో అన్నదాన శిబి రాన్ని ఏర్పాటు చేశారు. అన్నదానానికి పలమనేరు నవీన్ కు మార్, అతని మిత్ర బృందం కూరగాయలను విరాళంగా అందిం చారు. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం, అధికార, అర్చక సిబ్బంది, భక్తులకు సేవలు అందించారు.

మహిళాభ్యుదయమే కూటమి లక్ష్యం

నరవ శశిరేఖ, జిల్లా తెలుగు మహిళ అధికార ప్రతినిధి

మంత్రాలయం ,అక్టోబరు 25(ఆంధ్రపత్రిక): తెలుగింటి ఆడపడుచులకు ఎన్నికల ముందు "సూపర్ సిక్స్" ద్వారా ఇచ్చిన హామీలలో భాగంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చే పథకానికి రిజిస్ట్రేషన్లు, బుకింగ్లు ప్రారంభమయ్యాయని. అతి త్వరలోనే దీపావళి పండుగ సందర్భంగా అక్క చెల్లెళ్లకు ఉచిత గ్యాస్ సిలిండర్ ఇచ్చి వాళ్ల కళ్ళలో ఆనందాన్ని చూడాలన్న కూటమినేతల కల నెరవేరబోతు దీనిని అర్హత కలిగిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని,కూటమి ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని నరవ శశిరేఖ అన్నారు."ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వమని" ఇప్పటికే హామీలలో భాగంగా పెన్షన్ల పెంపు, ఉచిత ఇసుక, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, మెగా డీఎస్సీ, గ్రామసభల ద్వారా మౌలిక సదుపాయాల గుర్తింపు, సిసి రోడ్లకు, డ్రైన్లకు శంకుస్థాపనలు ఇలా ఎన్నో కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయని ఇదంతా చంద్రబాబు, నరేంద్ర మోడీ, పవన్ కళ్యాణ్ ఆలోచనల వల్ల నే సాధ్యపడిందని, ముసు ముందు మన రాష్ట్ర రూపురేఖలే మారబోతున్నాయని ఆమె అన్నారు.

పశుగణనకు రైతుల సహకారం ఎంతో అవసరం

కల్లూరు, అక్టోబర్ 25(ఆంధ్రపత్రిక): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పశుగణన కార్యక్రమానికి రైతులు సహకరించాలని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసులు నాయుడు అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు పశువైద్య కేంద్రంలో శుక్రవారం 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమాన్ని సహాయ సంచాలకులు శ్రీనివాసలు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో జరిగిన సమావేశంలో సహాయ సంచాలకులు మాట్లాడుతూ ఈ పశుగణన కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటికి పశు వైద్య సిబ్బంది వచ్చి పశువులు, మేకలు గొర్రెలు, కోళ్లు ఇతరత్రా జంతువుల గణనను చేపడతారని ఈ కార్యక్రమానికి రైతులు సహకరించాలని ఆయన కోరారు. అలాగే రైతులకు సంబంధించిన వ్యవసాయ పనిముట్లైన ట్రాక్టర్లు గడ్డి కోసే యంత్రాలు కత్తిరించే యంత్రాలు పాలు పితికే యంత్రాలు తదితర వాటిని సేకరిస్తారని రైతులు అన్ని వివరాలను సమగ్రంగా పశువైద్య సిబ్బందికి తెలియచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి ముని చంద్ర రైతులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపుపై దాడులు నిర్వహించిన ఎస్ఐ రవీంద్రారెడ్డి

35 క్వార్టర్ బాటిళ్లు సీజ్.. ఒకరు అరెస్టు

బేస్తవారిపేట, అక్టోబర్ 25 (ఆంధ్ర పత్రిక): బేస్తవారిపేట మండలం చిన్న ఓబినేనిపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఓ బెల్ట్ షాపుపై ఎస్ఐ రవీంద్రారెడ్డి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 35 క్వార్టర్ (180 ఎంఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అట్లు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

స్వామివారిని దర్శించుకున్న విష్ణు కార్స్ సీఈవో నవీన్ కుమార్

ఐరాల, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక): స్వామివారిని దర్శించుకున్న విష్ణు కార్స్ సీఈఓ నవీన్ కుమార్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న విష్ణు కార్స్ సీఈవో నవీన్ కుమార్ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాద అందుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండలం వేదగిరి వారి పల్లి జనసేన పార్టీ వైస్ సర్పంచ్ తిరుమల హరినాథ్ తదితరులు ఉన్నారు.

స్వామి వారి నిత్య అన్నదానానికి విరాళం రూ. 5,00,116

ఆలయ అధికారులకు విరాళం అందజేస్తున్న దాతలు



ఐరాల, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక): స్వామివారి నిత్య అన్నదానానికి విరాళం. కాణిపాకం శుక్రవారం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న నిత్య అన్నదానానికి విరాళం 5,00,116. రూపాయలు, దాత గజ్జల దినేష్ రెడ్డి , కడప వాస్తవ్యులు, ఆలయ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను శేష వస్త్రాన్ని అందజేసిన ఆలయ ఏఈవో రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

అతడే ఒక సైన్యం..!

జిల్లా విద్యాశాఖలో అతనే కీలకం
అతను చెప్పిందే వేదం. గీసిందే గీత
ఇకనైనా పద్ధతి మారుతుందా?

మచిలీపట్నం అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) ; విద్యా రాజ్యంలో మకుటం లేని మహారాజు ఆ , ఏ, డి. అతను చెప్పిందే వేదం. అతను గీసిందే గీత. దేవుడు వరమిచ్చినా పూజారి వరం ఇవ్వరు ! అన్న చందంగా అతని అనుగ్రహం లేనిదే ఏ ఫైలు కదలదని వినికిడి.జిల్లా విద్యాశాఖ అధికారి తన కార్యాలయం మీద పట్టు, అజమాయిషి, సిబ్బంది పనితీరు పై పూర్తి అవగాహన కల్గి ఉండాలి. అలా లేకపోతే ఏ. డి.దే ఇష్టారాజ్యం అవుతుందని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి.గుమస్తా గిరి నుండి గెజిటెడ్ అధికారి వరకు ఆ అధికారి సింహభాగం కృష్ణా జిల్లాలోనే పనిచేస్తున్నారు. అప్పుడప్పుడు వేరే జిల్లాలలో పనిచేసినా,అదీ నామ మాత్రమే. కృష్ణాజిల్లా అంటే భోగభాగ్యాలతో నిండిన జిల్లా అని ప్రతీతి. అందుకే ఈ జిల్లా అంటే ఆయనకు మక్కువ అని ఉపాధ్యాయులు అనుకుంటున్నారు. సర్వీసులో అగ్ర భాగం ఈ జిల్లాలోనే నిర్వహించడం ఆయనకే చెల్లింది. ప్రభుత్వాలు మారినా వారి పరపతి మాత్రం తగ్గలేదు.

నూతన డి ఈ ఓ కార్యాలయ ప్రక్షాళన చేస్తారా?

గతంలో డీ ఈ వో లుగా పనిచేసిన వాళ్లలో సుదర్శన్ రావు లాంటి కొందరు అధికారులు తమదైన శైలిలో కార్యాలయ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టి భళా అనిపించుకున్నారు.నేడో, రేపో, కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారిగా నెల్లూరు జిల్లా నుండి బదిలీపై పీ వీ జే రామారావు విచ్చేస్తున్నారు. వారు డీ ఈ వో గా బాధ్యతలు చేపట్టే నాటికి కార్యాలయంలో అనేక సమస్యలు తిష్ట వేసుకొని కూర్చున్నాయి. వీరు కార్యాలయంలో పట్టు సాధించడానికి కనీసం పది, పదిహేను రోజులు సమయం పడుతుంది. ఈలోపు ఎవరెవరు ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు? ఎవరెవరు అంతా తామై వ్యవహరిస్తున్నారు? అనే విషయాలపై సమగ్ర అవగాహన కలిగి చాకచక్యంగా వ్యవహరిస్తే డిఇఓ కార్యాలయ ప్రక్షాళన జరిగి తీరుతుంది. నూతనంగా విచ్చేసే డి ఈ ఓ పాలనలో కొత్త సంస్కరణలకు తెర తీయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

గాడి తప్పిన పరిపాలన :

కృష్ణా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పరిపాలన గాడి తప్పిందని విమర్శలు గుప్పు మంటున్నాయి. దీనికి ప్రధాన కారణం జిల్లా ముఖ్య కేంద్రంలో సంబంధిత అధికారులు లేకపోవడమే. రాబోయే డీఈఓ అయినా కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలోనే మఖాం పెడతారని అంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటిదాకా పనిచేసిన డీఈవో విజయవాడ నుండి మచిలీపట్నం లోని తన కార్యాలయానికి చుట్టపు చూపుగా వచ్చి వెళ్లారనే విమర్శలు ఎదుర్కొన్నారు. అంటే వారానికి రెండుసార్లు డీఈఓ కార్యాలయానికి రావడం వల్ల పరిపాలన మొత్తం ఏ. డి. 1 చేతిలో కి వెళ్లిపోయింది. ఇక అప్పటినుండి నేనే నెంబర్ వన్ అనే రీతిలో ఆయన పరిపాలన సాగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏ. డి.

1 కూడా విజయవాడ నుండి ప్రతిరోజు డీఈఓ కార్యాలయానికి రావడం గమనార్హం. ప్రతిరోజూ వచ్చినా మమ అన్నట్లుగా మధ్యాహ్నం 11:30 తర్వాత వారు వచ్చి, సాయంత్రం అవ్వగానే కార్యాలయ పనులన్నీ చక్కబెట్టుకుని వెళ్తారని వినికిడి.

నూతన డిఇఓ అయినా కార్యాలయ ప్రక్షాళన చేస్తారా?

సంవత్సరాల తరబడి పాఠశాలలకు వెళ్లకుండా, డీఈవో కార్యాలయంలో ఫారిన్ సర్వీస్, డేప్యుటేషన్లు అనే రకరకాల పేర్లతో కొంతమంది ఉపాధ్యాయులు డీఈఓ కార్యాలయం, ఉపవిద్యా శాఖ అధికారి కార్యాలయం, సమగ్ర శిక్ష తదితర కార్యాలయములలో అనధికారికంగా కొనసాగుతున్నారని భోగాట్టా. మొట్టమొదటగా అనధికార డిప్యుటేషన్లు, ఫారిన్ సర్వీసులో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని బడిబాట పట్టించాలని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యా బోధన కుంటుపడుతోందని ఉపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారు. డీఈఓ వరం ఇచ్చినా, ఏ డి వరం పొంది తీరాలి, అనే పద్ధతికి స్వస్తి పలకాలని ఉపాధ్యాయులు అంటున్నారు.ఏ డి గా కొనసాగుతున్న అధికారి ఇదే డి ఈ ఓ కార్యాలయంలో గుమస్తా నుండి ఏడి వరకు ఎదిగారు. అంతవరకు బాగానే ఉంది. తప్పనిసరి పరిస్థితుల్లో వీరు పక్క జిల్లాకు బదిలీపై వెళ్లినా సంవత్సరం తిరిగే నాటికి మళ్ళీ కృష్ణాజిల్లా డి ఈ ఓ కార్యాలయంలో ఏ.డి. గా కొలువు తీరడం విడ్డూరంగా ఉందని ఉపాధ్యాయులు గుసగుసలాడుతున్నారు. వివిధ హోదాల్లో ఇక్కడే పనిచేసిన వ్యక్తిని గెజిటెడ్ అధికారిగా (ఏ. డి.) మళ్లీ ఇక్కడే నియమించకూడదని ఉపాధ్యాయ వర్గాలు అంటున్నాయి. దానివల్ల పరిపాలన పట్టు తప్పి యావత్ పాలన ఏ.డి.చేతి లోకి వెళ్లే అవకాశం ఉందని అంటున్నారు. తద్వారా డి. ఈ.ఓ కార్యాలయంలో కోటరీ వ్యవస్థ నడుస్తుందని ఆరోపణలు ఉన్నాయి.

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో తన మనుషులను కోటరీగా ఏర్పాటు చేసుకున్న ఏ డి ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు, సర్వీస్ మేటర్లు, సస్పెన్షన్లు ఎత్తివేయడం, మెడికల్ బిల్లులు, పాఠశాలలకు గుర్తింపు ఇవ్వడం, రెన్యువల్ చేయడం లో తెర వెనుక తనదైన శైలిలో చక్రం తిప్పుతారని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. డీఈవో దగ్గరుండి పరిశీలించాల్సిన అంశాలలో వీరిదే ఆధిపత్యం ఎక్కువైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత డీఈవో మానిటరింగ్ సరిగ్గా లేకపోవడం వల్ల, కార్యాలయంలో పరిపాలన గాడి తప్పిందని గుసగుసలు వినిపిస్తున్నాయి. కేవలం ఒక్క ఏ.డి ఇద్దరు సూపరింటెండెంట్ లతో మాత్రమే డి ఇ ఓ కార్యాలయ కార్యకలాపాలు వారి కనుసన్నల్లోనే నడుస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.దానికి తోడు వీరు కూడా సంవత్సరాల తరబడి ఇదే కార్యాలయంలో బదిలీ లేకుండా పనిచేస్తుండడం వల్ల పాలన గాడి తప్పిందని అనుకుంటున్నారు.కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అవుతున్నా ఇలాంటి అధికారుల తీరుతెన్నులు మారడం లేదని, ఎక్కడ తాళం అక్కడ! ఎక్కడ భజన అక్కడ చేసే వాళ్ళకే సునాయాసంగా పనులు జరిగిపోతున్నాయని వాపోతున్నారు.ఏ.డి 2 గా మరో అధికారి ఉన్నా, వారి విధులు నామ మాత్రమే అని చెప్పవచ్చు. వీరికి ప్రాధాన్యత కలిగిన ఏ విధమైన పనులు కల్పించడం లేదని వినికిడి.సిటిజన్ చార్ట్ ప్రకారం డి ఈ ఓ కార్యాలయానికి వచ్చిన అన్ని రకాల ఫైల్స్ కార్యాలయం నుండి పరిష్కరించి 15 రోజుల్లోపు సంబంధిత అప్పీలుదారులకు తిరిగి పంపాలి. డీఈఓ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ అమలుపరచడం లేదని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ఏ. డి. 1 అనుమతి లేనిదే ఏ ఫైలు కదలదని, దేవుడు వరం ఇచ్చినా పూజారి వరం ఇవ్వడం లేదని ఉపాధ్యాయులు గగ్గోలు పెడుతున్నారుసర్వం తానై డీఈఓ ను మించి ఏడి వ్యవహరించడం అనేక విమర్శలకు తావిస్తోంది. ఇకనుండయినా నూతన డిఇఓ ఆధిపత్య పద్ధతికి వీడ్కోలు పలుకుతారని, తన దైన శైలిలో పాలన గాడిలో పెడతారని ఉపాధ్యాయ లోకం ఎదురుచూస్తోంది.సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న డీఈఓ కార్యాలయాన్ని నూతనంగా విచ్చేస్తున్న డి ఈ ఓ పూర్తి ప్రక్షాళన చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. మరి ఆ దిశగా నూతన డిఇఓ పి.వి.జే. రామారావు కృషి చేస్తారని, పరిపాలనలో నూతన సంస్కరణలు తీసుకువస్తారని డీఈఓ కార్యాలయ ప్రక్షాళన చేసి, దశ, దిశ, మారుస్తారని ఆశిద్దాం..!

అమరావతి రైల్వే లైనుకు ఆమోదం తెలిపిన
కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

అమరావతి రైల్వే లైను మచిలీపట్నం పోర్టుకు అనుసంధానం అయ్యేలా కృషిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు, జిల్లాలోని కూటమి ప్రజాప్రతినిధులకు ప్రజల అందరి తరపున కృతజ్ఞతలు తెలిపిన కూటమి నాయకులు.

మచిలీపట్నం అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) : కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్,బిజెపి సీనియర్ నాయకుడు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, బిజెపి నాయకుడు, విన్నకోట సుబ్బారావు లు శుక్రవారం మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అమరావతి రైల్వే లైన్ కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలుపుతూ మచిలీపట్నం పోర్టుకు అనుసంధానం అయ్యేలా కృషిచేసిన ప్రధానమంత్రి, నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ, వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు, జిల్లాలోని కూటమి ప్రజాప్రతినిధులకు జిల్లా ప్రజలందరి తరపున పత్రికాముఖంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు. గత వైసీపీ పాలకుల నిర్వాకం వల్ల అమరావతి రాజధాని ప్రాంతం అభివృద్ధికి నోచుకోకపోవడం వల్ల మన మచిలీపట్నం కూడా ఎంతో వెనుక పడేటట్లు గత వైసిపి పాలకులు చేశారని మండిపడ్డారు. గత వైసిపి పాలకులు అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేయడంతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని, అందులో భాగంగానే దీపావళి నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పేద ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు.

అమరావతి రైల్వే లైన్ ఏర్పాటుపై
బూరగడ్డ అభినందనలు

మచిలీపట్నం అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) ; రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంలో రైల్వే లైను నిర్మాణానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలియ చేయడం శుభపరిణామం అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 2,245 కోట్ల రూపాయల నిర్మాణ వ్యయంతో 57 కిమీ మేర ఎర్రుపాలెం - అమరావతి - నంబూరు మధ్య రైల్వే లైన్ నిర్మించడం వల్ల రాజధాని అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందన్నారు . రాష్ట్ర పురోభివృద్ధికి దోహదం చేసే రైల్వే ప్రాజెక్టురాజధానికి వచ్చే ప్రజలకు అధికారులు, ఉద్యోగులకే కాదు అమరావతి స్తూపం ఉండవల్లి గుహలు, అమరలింగేశ్వర స్వామి ఆలయం, ధ్యానబుద్ధ ప్రాజెక్టు సందర్శనకు వచ్చేవారికి ఈ రైల్వే లైన్ అనువుగా ఉంటుందన్నారు . వాణిజ్యపరంగా, వ్యాపారపరంగా, కూడా ఈ రైలు మార్గం ఖచ్చితంగా రాష్ట్రాభివృద్ధికి క్రియాశీలకంగా మారబోతోందన్నారు.. మచిలీపట్నం కృష్ణపట్నం, కాకినాడ పోర్టులకు కొత్త రైలు మార్గం అనుసంధామయ్యేలా ఉంటుంది కాబట్టి ఈ రైలు మార్గం వెంబడి పారిశ్రామిక పురోగతి జరుగుతుందన్నారు.ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు .పర్యావరణహితంగా, 6 కోట్ల కేజీల కర్బన ఉద్గారాలు తగ్గించే విధంగా నిర్మితమవుతోంది. ఇన్ని కోట్ల కేజీల కర్బన ఉద్గారాలు తగ్గించడం అంటే 25 లక్షల చెట్లు పెంచినట్లే. ఈ రైల్వే ప్రాజెక్ట్ ద్వారా 19 లక్షల పని దినాలు కల్పించే అవకాశం లభించడం గొప్ప విషయమన్నారు.. కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్ కి ఎలాంటి విఘాతం లేకుండా అధునాతన పరిజ్ఞానంతో రైల్వే లైన్ నిర్మాణం కాబోతుందన్నారు.. అమరావతి రైల్వే లైన్ కచ్చితంగా మోడల్ రైలు మార్గంగా నిలుస్తుంది. బహు ముఖ ప్రయోజనం కలిగిన నూతన రైలు మార్గాన్ని సాధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కి అభినందనలు తెలియచేస్తున్నానని వేద వ్యాస్ తెలిపారు.

అవార్డుల రారాజు డాక్టర్ కొల్లూరు చిన్న

పెడన అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) ; పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్), కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) అతి తక్కువ కాలం 23 నెలలు వ్యవధిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలలో గుర్తింపు పొందిన వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలచే సేవా రంగంలో 9 జాతీయ అవార్డులు, రెండు గౌరవ డాక్టరేట్ అవార్డ్స్ సాధించి రికార్డు సృష్టించారు డా. కొల్లూరి చిన్నా. గత నాలుగు దశాబ్దాలు పైగా పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత పేద ప్రజలకు పలు స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా అనేక సేవా కార్యక్రమాలు తన సొంత నిధులతో నిర్వహించారు. డా. కొల్లూరి చిన్నా అందించిన నిస్వార్థ సేవలను గుర్తించిన భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉన్న పలు స్వచ్ఛంద సేవా సంస్థల వారు భారతదేశంలో ప్రఖ్యాతగాంచిన ప్రముఖుల పేర్లు మీద అవార్డులను అందజేశారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కి చెందిన ఆర్కే కళా సాంస్కృతిక ఫౌండేషన్ వారు "మహాత్మా గాంధీ" జాతీయ సేవా పురస్కారం, "జీవిత సాఫల్య" పురస్కారం జాతీయ అవార్డు, తెలంగాణ "నంది" జాతీయ అవార్డు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ వారు "సేవా భూషణ్" జాతీయ అవార్డు ను అందుకున్నారు డా కొల్లూరి. ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం కి చెందిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ, విశాఖ రత్న కళా పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రధాన ఉత్సవం కార్యక్రమాల్లో బి ఆర్ "అంబేద్కర్" జాతీయ అవార్డు "మదర్ తెరిసా" జాతీయ అవార్డు "అల్లూరి సీతారామరాజు" జాతీయ అవార్డు అమరజీవి "పొట్టి శ్రీరాములు" జాతీయ అవార్డు ప్రతిభ క్రీడా సాంస్కృతిక ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు ఇచ్చిన భారతదేశ మాజీ రాష్ట్రపతి "ఏ పీ జే అబ్దుల్ కలాం" జాతీయ అవార్డుతో మొత్తం 9 జాతీయ అవార్డులను అందుకున్నారు డా. కొల్లూరి చిన్నా. తమిళనాడు రాష్ట్రం యూనివర్సల్ డెవలప్మెంట్ కౌన్సిల్ అండర్ నీతి అయోగ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే ఎంపిక కాబడి ఏషియా వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు అందించిన గౌరవ డాక్టరేట్ తో పాటు డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ (యూఎస్ఏ) వారు అందజేసిన గౌరవ డాక్టరేట్ అవార్డ్ తో మొత్తం రెండు గౌరవ డాక్టరేట్ అవార్డ్స్ సాధించి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సామాజిక వర్గంలో ఒకే "ఒక్కడు" గా డా. కొల్లూరి చిన్నా ఉండడం విశేషం. కీర్తిశేషులు కొల్లూరి రాధాకృష్ణమూర్తి, రాజరాజేశ్వరి దంపతుల ద్వితీయ కుమారుడైన డా. కొల్లూరి చిన్నా ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి కావడం విశేషం. డా. కొల్లూరి చిన్నా అందించిన సేవలు సాధించిన విజయాలు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యులు ఎంతో గర్వించదగ్గ విషయం డా. కొల్లూరి ఆశయాలు అందరికీ ఆదర్శం కావాలని ఆశిద్దాం.

ఆంధ్రప్రదేశ్ ""రుణాంధ్రప్రదేశ్ "గా
మారానుందా?

ఎ. కొండూరు అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) ; హరితాంధ్ర,స్వర్ణాంధ్ర, అని కలలు కన్న చంద్రబాబు 2024లో అధికారం చేపట్టిరుణాంద్ర ప్రదేశ్.గా మారుస్తున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్ ఆరోపించారు.మోడీ పాలనలో పబ్లిక్ రంగాన్ని కారుచౌకగా కార్పోరేట్లకు ఎర్ర తివాచీలు పరిచి అప్పగించగా ఎన్ డి ఏ భాగస్వామిగా చంద్రబాబు ప్రజల ఆస్తులను ప్రైవేటుపరం చేయటానికి అభివృద్ధి పేరు చెప్పి కట్టపెట్టే ప్రయత్నాలను చేస్తున్నారని దీన్ని అడ్డుకోవాలని హరినాథ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటుకి కీలక పాత్ర పోషిస్తున్న చంద్రబాబు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులు చేయించుకోలేకపోయారన్నారు. విజన్ 20 47 పేరుతోవరల్డ్ బ్యాంక్ అప్పుల కోసం వెంపర్లాడుతున్నారని హరినాథ్ ఎద్దేవా చేశారు.

ఫినోలెక్స్ కంపెనీ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరకుల పంపిణీ

విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) : వరద బాధితులకు ఫినోలెక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ముకుల్ మాధవ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ జరిగింది. శుక్రవారం స్థానిక 45వ డివిజన్ బాలాజీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక 45వ డివిజన్ తెలుగుదేశం నాయకులు మైలవరపు కృష్ణ మాట్లాడుతూ వరద బాధితులకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిత్యవసర సరుకులను అందజేస్తున్న తీరు అభినందనీయమని అన్నారు. దీపావళి సందర్భంగా వరద బాధిత ప్రాంతాల ప్రజలు ఆనందంగా పండుగ చేసుకునేందుకు వీలుగా 17 రకాల సరుకులను స్వీట్లతో సహా ఇవ్వడం అభినందనీయమని చెప్పారు. ఈ కార్యక్రమానికి 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య సహాయ సహకారాలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫినోలెక్స్ ఏపీ తెలంగాణ హెడ్ సంకా శ్రీహరిరావు, ఏ. భాస్కర్ రావు మాట్లాడుతూ దీపావళికి వరద ప్రాంతాల ప్రజలు సైతం సంతోషంగా పండుగ చేసుకోవాలని ఉద్దేశంతో ఈ నిత్యవసర సరుకులు 1000 మందికి అందజేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలాజీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు బి. టి. రమేష్, సెక్రటరీ వెంకటయ్య, ఉపాధ్యక్షులు శరత్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం సభ్యత్వ కార్యక్రమాన్ని
విజయవంతం చేయాలి

టిడిపి 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ పిలుపు

విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) : తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు చిట్టినగర్ సెంటర్లో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని శుక్రవారం 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొంటారని ఆయన చెప్పారు. తెలుగుదేశం సభ్యత నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని తమ సభ్యత్వాన్ని నమోదు చేయించుకోవాలని తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు రమణ విజ్ఞప్తి చేశారు. పండుగ వాతావరణం లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. ఇప్పటికే చిట్టినగర్ సెంటర్ వద్ద ఉన్న తమ కార్యాలయం ప్రాంతాన్ని పసుపు జెండాలతో అలంకరించడం జరిగిందన్నారు. తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం లో మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొవాలని కోరారు. తాగా కోడలి అలంకరణ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఉప్పుడి రాము, పిళ్లా వెంకన్న , రాయన రాజా, పేరా బత్తుల వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేత సుధాకర్‌బాబుకు సత్కారం

విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) : రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ ఎస్సి విభాగం నకు నూతన చైర్మన్ గా నియమితులైన మాజీ శాసన సభ్యులు టి జె ఆర్ సుధాకర్ బాబుని తాడేపల్లి వైఎస్ఆర్ పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసిన వైసీపీ నాయకులు ఆయనను శాలువా బొకేలతో సన్మానించడం జరిగింది. సుధాకర్ బాబు నియామకం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ లను బలోపేతం చేసి పార్టీకి నూతన ఉత్తేజం చేస్తారని తెలియ జేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ ల మీద అనేక దాడులు జరుగుతున్నాయని, వాటిని ఎదుర్కొని సంఘటితంగా ముందుకు వెళతామని తెలియచేయడం జరిగింది. వైసీపీ ఎస్సీ విభాగం ఛైర్మన్‌గా సుధాకర్ బాబుని నియమించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర ఎస్సీ విభాగం చైర్మన్ బుదాల శ్రీనివాసరావు, రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ కమిటి అధ్యక్షుడు రవి చంద్ర, వైసీపీ నాయకులు పొదిలి చంటిబాబు, లేళ్ల లాజర్, మేళం చిన్న తదితరులు పాల్గొన్నారు.

వన్ ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) : ట్రాఫిక్ ఇబ్బం దుల పరిష్కార దిశలో భాగంగా వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్ర రావు ఉత్తర్వుల మేరకు వన్ ట్రాఫిక్ సిఐ ఏ ఉమామహేశ్వరరా వు తన సిబ్బందితో, కాలేశ్వరరావు మార్కెట్, గద్ద బొమ్మ, తదితర ప్రాంతాల్లో శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రోజు రోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా రహదారిని ఆక్రమించి ఉన్న వ్యాపార సముదాయాలను, చిన్నచిన్న తోపుడు బండ్లు, రోడ్డుపై అడ్డదిడ్డంగా నిలుపుదల చేస్తున్న ఆటోలను క్రమబద్ధరించారు. ఇలా రోడ్డుపై వ్యాపార సముదాయాలను పెట్టడం వల్ల రోడ్డుపై వెళ్ళు వాహనదారులకు, నడకదారిలో వెళ్లే ప్రజలకు కలిగే ఇబ్బందులను సంబంధిత వ్యాపారస్తులకు అవగాహన కల్పిస్తూ ఈ డ్రైవ్ నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ ఎస్సైలు రాజేంద్ర , ఆనంద్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, ట్యాంగో కానిస్టేబుల్ మాలిక్, రాంప్రసాదు పాల్గొన్నారు.

కైకలూరు నియోజకవర్గంలో
129 రోజుకు చేరిన అన్న క్యాంటీన్

కైకలూరు, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) : కైకలూరు నియోజవర్గం కైకలూరు శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ వారి ఆదేశాలు మేరకు డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తితో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ శుక్రవారం 129 రోజుకు చేరింది. అన్నదాతగా చిగురుకోట వాస్తవ్యులు బొండ పాటి శ్రీమన్నారాయణ, అరుణ, బి. వంశీ వారి సహాయంతో సుమారు 400 మందికి అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలోరాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పూలా రామచంద్ర రావు (రాజి), కైకలూరు నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబీ) పుప్పాల సూర్యప్రకాష్ బొక్క వెంకటరావు, అద్దంకి రమేష్ రాజు ,ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి యువత పెడదారిన పట్టకూడదు

- ప్రతి పౌరుడికి పోలీసు వ్యవస్థపై కనీస అవగాహన ఉండాలి
- సి. ఐ. రాజగోపాల్ నాయుడు

హిందూపురం, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) ; సైబర్ నేరాలు రోజురోజుకీ పెరిగిపోతున్న నేటి తరుణంలో సెల్ ఫోన్ వాడకాన్ని దుర్వినియోగం చేస్తూ విద్యార్థి యువత పెడదారిని పట్టకూడదని పట్టణ సీఐ కె.రాజగోపాల్ నాయుడు పేర్కొన్నారు. స్థానిక వన్ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విద్యార్థుల అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రసంగించారు. బాధితులు సమస్య పరిష్కారం కోసమై పోలీస్ స్టేషన్ కి వచ్చినప్పుడు రిసెప్షన్ సెంటర్ నుండి కేసుని ఎఫ్ఐఆర్ చేసే వరకు పోలీసులు చట్టపరంగా అనుసరించే విధానాలు, న్యాయస్థానాల ఆదేశాను సారం చేయాల్సిన విధులు, కొన్ని ఘటనల్లో పోలీసులు ఎదుర్కొనే సవాళ్లలో భాగంగా లైఫ్ జాకెట్ ని వాడే విధానం, స్టోన్ గార్డ్, పోలీస్ బైక్, షీ టీమ్స్ తదితర అంశాలపై వివరించారు. పోలీస్ స్టేషన్ అంటే 24 గంటలు ప్రజల కోసం తెరచి ఉంచబడే ఒక దేవాలయం అని, సత్వర న్యాయం కోసం ప్రజలు నిర్భయంగా ముందుకు వచ్చి న్యాయం పొందవచ్చన్నారు. స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన దాదాపు 141 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యస్.ఐలు శ్రీధర్, జయరామప్ప, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్. రంగనాయకులు, అధ్యాపకురాలు ఆశ, పోలీసు సిబ్బంది,మహిళా పోలీసులు పాల్గొన్నారు. పోలీస్ వ్యవస్థ పనితీరుని చక్కగా విశ్లేషణాత్మకంగా అర్థమయ్యే రీతిలో వివరించిన సి.ఐ కి విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

అనారోగ్యంతో బిఎస్పీ నాయకులు నారాయణ మృతి

హిందూపురం, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) ; బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గం కోశాధికారి, సీనియర్ నాయకులు ఎమ్మెల్ నారాయణ మూడు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బెంగళూరు విక్టోరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ సందర్భంగా బిఎస్పీ పార్టీ నాయకులు అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ బహుజన్ సమాజ్ పార్టీతో దాదాపు 30 సంవత్సరాలు అనుబంధం ఉందని బహుజన సమాజ్ పార్టీ తరఫున పేదల కోసం పోరాడి తన జీవితకాలమంతా ఈ సమాజంలో ఉన్నటువంటి అట్టడుగు ప్రజల కోసం నిరంతరం పోరాడినటువంటి నాయకుడు ఎమ్మెల్ లక్ష్మీనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కోశాధికారి హరికుమార్,నియోజకవర్గ ఇన్చార్జి చౌళూరు రామాంజనేయులు, నియోజకవర్గం అధ్యక్షులు నాజీమ్ భాష, సీనియర్ నాయకులు దాసరి ఈశ్వరయ్య, రిటైర్డ్ ఎమ్ ఇఓ పెన్నయ్య,నాయకులు ఇందివర్, మౌలాలి, గంగాధరప్ప చిరంజీవి తిరుమలేష్, నరసింహులు, శ్రీనివాసులు, భాష, ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, హనుమంతు, గంగాధర్ కొండప్ప, బాబు, హుస్సేన్, నారాయణప్ప, అంజినప్ప, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కడప డి.ఎన్.సి.సి ఆధ్వర్యంలో నగరంలోని ట్రాన్స్ పోర్ట్, కొరియర్ కార్యాలయాలు, గోడౌన్‌లలో తనిఖీలు

గంజాయి రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

కడప అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక): గంజాయి నిర్మూలనకు జిల్లా ఎస్.పి శ్ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు నగరంలోని కొరియర్ కార్యాలయాలు, గోడౌన్ లలో డిస్ట్రిక్ట్ నార్కోటిక్ కంట్రోల్ సెల్ (డి.ఎన్.సి.సి) ఆధ్వర్యంలో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో గంజాయిని పూర్తిగా కట్టడి చేసే క్రమంలో వివిధ ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా జరగకుండా జిల్లా ఎస్.పి గారు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నగరంలో ఉన్న ట్రాన్స్ పోర్ట్, కొరియర్ కార్యాలయాలు, గోడౌన్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణాకు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్సిళ్లలో ఎక్కడైనా గంజాయి ఆనవాళ్లను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల్లో డి.ఎన్.సి.సి అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మన్ కీ బాత్ క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం డాక్టర్ చంద్రప్ప



శ్రీకాళహస్తి, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల నిర్వహిస్తున్నటువంటి మన్ కీ బాత్ కార్యక్రమం గురించి స్థానిక రేణిగుంట జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధనమ్మ ఆధ్వర్యంలో పిల్లలకు క్విజ్ పోటీలు రాతపూర్వకంగా నిర్వహించి ప్రతిభ చూపిన 40 మంది పిల్లలకు ముఖ్య అతిథి తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప చేతుల మీదుగా బహుమతులును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాఅధ్యక్షులు డా.చంద్రప్ప గ మాట్లాడుతూ మాట్లాడుతూ నరేంద్ర మోదీ ఆశయాలను ఆలోచనలను భావితరం అందిపుచ్చుకుంటూ భారతదేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దాలని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శి, మన్ కీ బాత్ కన్వీనర్ సమన్వయకర్త బీడీ బాలాజీ , రేణిగుంట మండల అధ్యక్షురాలు జి పాలెం తేజోవతి , చంద్రశేఖర్ రెడ్డి , శీనప్ప ,ఎతేందర్ రెడ్డి ,జాన్ మధుకర్ , వెంకటాద్రి యాదవ్ ,పూమని , ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తోపుడు బండి వ్యాపారస్తులు చెత్త వేసుకునుటకు ఉచితంగా చెత్త బుట్టలు పంపిణీ చేసిన బద్వేల్ మునిసిపల్ కమీషనర్ వి.వి.నరసింహారెడ్డి

బద్వేలు అక్టోబర్ 25(ఆంధ్రపత్రిక): తోపుడు బండి వ్యాపారస్తులకు చెత్త బయట వేయకుండా చెత్త బుట్టలలో వేసి సాయంత్రం పూట చెత్త సేకరణ వాహనం వచ్చినప్పుడు అందులోనే వేయవలెననీ కమీషనర్ సూచించారు. షాపులయందుగల చెత్త ఎట్టి పరిస్థితు లలో రోడ్ల పైన గాని బహిరంగ ప్రదేశా లలో గానీ వేయరాదనీ తెలిపారు.చెత్త బయట వేసిన షాపు యజమానులకు మరియు తోపుడు బండ్లలో వ్యాపారము చేయు వారికి కౌన్సిలింగ్ ఇవ్వడము జరిగింది. అందులో భాగముగా ప్రతి తోపుడు బండి యజమానికి చెత్తబుట్ట ను ఉచితముగా పురపాలక సంఘము నుండి ఇవ్వడము జరిగింది.ఇప్పటికే చెత్త బయట వేసిన పలు షాప్ లకు జరిమానా విధించడం జరిగింది.పట్టణంలో సాయంత్రం పూట ప్రత్యేకచెత్త సేకరణ వాహనాలు తిరుగును .అందులో మాత్రమే వేయవలెను.ప్రధానంగా నాలుగు ప్రధాన రోడ్లలలోచెత్త బయట వేయకుండా పరిశీలించుటకు ఉదయము 5.30 నుండి 23 మంది శానిటరీ సెక్రటరీ లను నియమించడము జరిగింది.వీరు చెత్త బయట వేసిన వారికి జరిమానా విధించడంతో పాటు అంగడి లైసెన్సు పన్నులను కూడా వసూలు చేస్తారు పట్టణ పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ తోడ్పడవలసినదిగా విజ్ఞప్తి చేశారు

పాఠశాల అదనపు గదులకు రూ.30వేల రూపాయల విరాళం

హిందూపురం, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) ; లేపాక్షి మండలం మైదుగోళం గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నందమూరి బాల కృష్ణ రూ. 30 వేల రూపాయల విరాళం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదుల కొరతతో విద్యార్థులు చాలా ఇబ్బందులుపడుతున్నారని స్థానిక టిడిపి నాయకులు మండల కన్వీనర్ ఈ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి తాత్కాలిక గదుల నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం మండల టిడిపి కన్వీనర్ ఈ. జయప్ప ద్వారా అదనపు గదుల నిర్మాణం కోసం రూ. 30 వేల రూపాయల నగదు ఉపాధ్యాయులకు అందించారు. ప్రస్తుతం తాత్కాలిక అదనపు గదులు నిర్మిస్తామని ఇందుకు సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, స్థానిక సర్పంచ్ రామచంద్ర రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ షాజు,నాయకులు మూర్తి, రామంజి , ఖలీల్, ముబారక్, ఎం.ఎన్. నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణులకు చరిత్రలో అరుదైన గౌరవం దక్కింది

తెదేపా రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్

శ్రీకాళహస్తి ,అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) : తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లు రాష్ట్రంలో చరిత్రలో ఎప్పుడు లేని విధంగా కనివిని ఎరుగని రీతిలో అరుదైన గౌరవం దక్కిందని రాష్ట్ర సాధికారిత సమితి అధ్యక్షులు వైద్యం శాంతరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో నాయి బ్రాహ్మణులకి అన్ని దేవాలయాల పాలకమండలిలో సభ్యుడుగా అవకాశం కల్పించే విధంగా క్యాబినెట్ మీటింగ్ లో తీర్మానం చేయడం జరిగినదన్నారు. చాలా పకడ్బందీగా ఏ బి.సి కులానికి నష్టం జరగకుండా. భవిష్యత్తులో నాయి బ్రాహ్మణులకి కూడా నష్టం ఏ విధంగా జరుగుకూడదని ఉద్దేశంతో మన కులం రాజకీయంగా ఎదగాలని, ఆర్థికంగా ఎదగాలని, సమాజంలో మన కులం వారికి కూడా గౌరవం దక్కలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు నాయి బ్రాహ్మణులకి అన్ని దేవాలయాల పాలకమండలిలో సభ్యులుగా అవకాశం కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణులు అందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాయి బ్రాహ్మణులు కులం భవిష్యత్తులో ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ వెంటనే నడుస్తుందని, రాష్ట్రంలో నాయి బ్రాహ్మణ సోదరులందరూ టీడీపి వెంట నడుస్తామని మాటిస్తూన్నామన్నారు. ఇంకా వేరే నామినేట్ పోస్టుల్లో కూడా తమకు అవకాశాలు కల్పించాలని, కో ఆప్షన్ మెంబర్లుగా కూడా అవకాశం ఇవ్వాలని తెదేపా రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ కోరారు.

ఆర్.టి.పి.పి ఖాళీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలి

భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు వినతి

కడప అక్టోబర్ 25: (ఆంధ్రపత్రిక) రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో ఖాళీ ఉద్యోగాలకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి భూములు కోల్పోయిన వారికి 50 శాతం ఉద్యోగాలు కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పొన్న శివయ్య , ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి.గంగాసురేష్ లు కోరారు.శుక్రవారం మంగళగిరి లోని టిడిపి కార్యాలయం లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిపిపి నిర్మాణం కోసం భూములు కోల్పోయిన వారికి 50శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 98లో ఉన్నా ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు.గత ప్రభుత్వంలో అక్రమంగా జీవో ఇచ్చి దొడ్డి దారిన 39 న ఆర్.టి.పి.పికి బదిలి చేసినట్లు చెప్పి ఉద్యోగాలు కట్టబెట్టారు 39మంది బదిలికి ముందు ఏ శాఖలో పనిచేశారు ఎప్పుడు ఉద్యోగంలో ఏ ప్రాతిపదికన చేరారు అన్ని వివరాలు గుట్టు చప్పుడు కాకుండా దాచిందన్నారు వాటిపై విచారణ చేయాలని కోరారు ఆర్ టి పి పి లో జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్ (జెపిఎ) లు 300 పైగా ఖాళీలు ఉన్నా నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు 2011నుండి ఇప్పటివరకు ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు కొంతమందిని కాంట్రాక్టు ఉద్యోగులుగా చేర్చుకొని చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని ఇంకా అనేకమంది భూ నిర్వాసితులు ఎటువంటి ఉద్యోగం ఉపాధి లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు.భూములు కోళ్లు పోయి ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాల చుట్టూ కోట్ల చెట్లు అధికారుల చుట్టూ తిరిగి జీవితం కాలమే వృధా అవు తున్న ప్రభుత్వాలు స్పందించ కపోవడం బాధాకరమన్నారు భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ త్వరలో నోటిఫికేషన్ ఇస్తామని భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు వినతి పత్రం ఇచ్చిన వారిలో భూ నిర్వాసితులు ఉన్నారు.

ఈనెల 28న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

గూడూరు అక్టోబర్ 25: (ఆంధ్రపత్రిక) ; ఏ.పి.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యు (అనుబంధం) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమే రకు శుక్రవారం గూడూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరు మస్టర్ పాయింట్లలో గూ డూరు మున్సిపల్ సంఘం పట్టణ కార్య దర్శి ధారా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కా ర్మికులు దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్య లపై ధర్నా జయప్రదం చేయడం జరిగింది. అలాగే సోమవారం 28వ తేదీ జరగబోయేటటువంటి మున్సిపల్ ఆఫీసుల వద్ద మహాధర్నాను జయప్రదం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు జోగి. శివకుమార్, పి.శ్రీనివాసులు, బి.వి.రమణయ్య,యస్.సురేష్, రాఘవయ్య, అల్లం శాంతి వర్ధన్, పెంచల ప్రసాద్, భూలోక మురళి, అంకయ్య, నందిపాక వెంకటేశ్వర్లు సూరి పోగు గిరి

పాఠశాల అదనపు గదులకు రూ.30వేల రూపాయల విరాళం

హిందూపురం, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) ; లేపాక్షి మండలం మైదుగోళం గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ. 30 వేల రూపాయల విరాళం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

పశువుల సమగ్ర వివరాలు అందించండి

శ్రీకాళహస్తి ,అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) : శ్రీ కాళహస్తి లో 21వ అఖిల భారత పశు గణన కార్యక్రమాన్ని శ్రీ కాళహస్తి మండలంలోని ఊరందూరులో శుక్రవారం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్య సిబ్బంది రైతుల ఇళ్ల వద్దకు వచ్చిన సమయంలో తమ వద్ద ఉన్న పశువులు, కోళ్లు,గొర్రెలు, మేకలు, వ్యవసాయ సామాగ్రి వంటి వివరాలను ఎలాంటి అపోహలు చెందకుండా సమగ్రంగా తెలపాలన్నారు. ఈ పశుగణన వల్ల పశుసంవర్ధక శాఖ వారి భవిష్యత్తు ప్రణాళిక కు ఉపయోగపడుతుందన్నారు. భూమిలేని నిరుపేదలు అనేకమంది పశు పోషణ పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ వి శ్రీకాంత్ బాబు మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పశుగణన నిర్వహిస్తారన్నారు. 16 రకాల పెంపుడు జంతువులపై జాతుల వారీగా సమాచారాన్ని ప్రత్యేక యాప్ ద్వారా ఆన్ లైన్ లో సేకరిస్తామన్నారు. డాక్టర్ ఊహ,రవీంద్ర వర్మ, అరుణ్ కుమార్,ఉషా,శరత్ పలువురు పశుసంవర్ధక శాఖ సహాయకులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఏకశిల విగ్రహా నిర్మాణానికి విరాళం అందజేత

హిందూపురం, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) ; పట్టణంలోని సూగురు ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆంజనేయ స్వామి ఏకశిలా విగ్రహ నిర్మాణాభివృద్ధికి రూ. 1లక్ష రూపాయలు విరాళంగా అందించి తమ భక్తిని ఈడిగ ఆదిలక్ష్మమ్మ చాటుకున్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఈడిగ రామయ్య కుమారుడు స్వర్గీయ నరసింహప్ప సతీమణి లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు శ్రీనివాస్ శుక్రవారం ట్రస్ట్ సభ్యులకు రూ. 1 లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇదేవిధంగా శ్రీవారి శాశ్వతసేవా కర్తగా విరాళం అందించారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన దాత లక్ష్మమ్మకు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానం చేసిన ట్రస్ట్ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి ఏకశిలా ట్రస్ట్ చైర్మన్ వైసి చంద్ర శేఖర్, పేట వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాయల్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తంగడంచ ఫారం భూములలో కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి

అభివృద్ధి చేయాలి

జైన్ పరిశ్రమకు మౌలిక సదుపాయాలు కల్పించి బిబి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయ్ కుమారి, ఎమ్మెల్యే జయసూర్యకు వినతి

నందికొట్కూర్ అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) ; నందికొట్కూరు నియోజకవర్గం లోని జూపాడు బంగ్లా మండలం, తంగడంచ ఫారం భూములలో కేంద్రియ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసి అభివృద్ధిచేయాలనీ,జైన్ పరిశ్రమకు మౌలిక వసతులు కల్పించి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని. గిరిజనులకు ఇళ్లస్థలాలకై ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలి.నీ . నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి,, నందికొట్కూరు ఎమ్మెల్యే, గిత్త జయసూర్య లకి సిపిఐ నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు, నల్లరేగడి గల ప్రభుత్వ భూములు మేలు రకమైన వంగడాలు పండించే తంగడంచ రాష్ట్ర విత్తన ఉత్పత్తి 1616ఎకరాల ఉందని, వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ అభివృద్ధిలో భాగంగా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగులకు రైతులకు ప్రజలకు ఉపాధి కల్పించాలన్నారు , ఏడు సంవత్సరాల క్రితం ప్రారంభించిన జైన్ పరిశ్రమ గత ఐదు సంవత్సరాల పాలనలో అభివృద్ధి చెందలేదని ఇప్పుడైనా జైన్ పరిశ్రమకు మౌలిక వసతులు కల్పించి స్థానిక నిరుద్యోగులకు 2015 ప్రారంభం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు 75% స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు, 80 బన్నూరు,సిద్దేశ్వరం గ్రామ గిరిజనులకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేసి వారికి ఇళ్ల స్థలాలు పక్కా గృహాలు నిర్మించాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియ, నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య గారికి సిపిఐ ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు వినతిపత్రం అందించి మాట్లాడారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం ఫారం భూములను నమ్ముకుని ఈ ప్రాంతంలో ఉన్న దాదాపు 6 గ్రామాల ప్రజలు నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ పరిధిలో వర్క్ చేస్తూ ఉపాధి పొందేవారని. అయితే పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర విత్తనోత్పత్తిలో కలిసిన తర్వాత ఈ భూములు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని, అభివృద్ధికి నోచుకోక అటవీని తలపిస్తున్నాయని వారన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా ఈ భూములు మారాయి అన్నారు..ఈ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి అన్నారు.దేశంలోనే మేలు రకమైన వంగడాలు పండించే ఈ భూములను వ్యవసాయ అభివృద్ధికి ఉపయోగించాలని కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని వారు కలెక్టర్,, ఎమ్మెల్యేలలను కోరారు.. అటవీని తలపించే ఈ భూములలో మెగాసిడ్ పార్కు గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రారంభించి ఈ ప్రాంత నిరుద్యోగులకు ఈ భూముల్లో అభివృద్ధి చేసి 75% స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారని ఆ హామీ మేరకు యువ గళం లో మంత్రి నారా లోకేష్ గారు కూడా పరిశీలించారన్నారు.. జైన్ పరిశ్రమకు 620 ఎకరాలు, మెగాసిడ్ పార్కు 620 ఎకరాలు , 200 ఎకరాలు కేటాయించారని అయితే ఎక్కడ అభివృద్ధి నోచుకోలేదన్నారు.తక్షణమే అభివృద్ధి చేసి ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు కోరారు..మండలంలో 80 బన్నూరు సిద్దేశ్వరం గ్రామాల్లో ఉండే గిరిజనులకు అరసెంటులోనే రెండు మూడు కుటుంబాల జీవిస్తున్నారని వారికి ప్రతి కుటుంబానికి మూడు సెంట్ల ఇండ్ల స్థలం జూపాడు బంగ్లా గ్రామంలో ఇవ్వాలని వారు కోరారు.. పై సమస్య ల పరిష్కరానికై కృషి చేస్తామని జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నరసింహ పుల్లయ్య రాజు మధు గిరిజన సంఘం నాయకులు బాలకృష్ణ వెంకటేశ్వర్లు అధిక సంఖ్యలో గిరిజన మహిళలు పాల్గొన్నారు..

పనిలో మానసిక ఆరోగ్యంపై

దృష్టి పెట్టండి

సైకియాట్రిక్ సోషల్ వర్కర్ సుమన్ బాబు

బద్వేలు అక్టోబర్ 25 (ఆంధ్రప్రత్రిక): బద్వేలు పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని గాండ్లవీధి అంగన్వాడి కేంద్రంలో జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ సుమన్ బాబు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని మానసిక ఆరోగ్యం లేనిదే అసలు ఆరోగ్యమే లేదని, మానసిక ఒత్తిడి ఆందోళన వంటి సమస్యల వలన చిన్న వయస్సులోనే రక్తపోటు మధుమేహం గుండెపోటు తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు, కావున ఈ వ్యాధులపై అవగాహన పెంచుకొని వైద్యం పొందాలన్నారు, మానసిక రుగ్మతలపై ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు ప్రతి సంవత్సరం ఒక నేపథ్యం థీమ్ నిర్ణయిస్తారు, ఈ సంవత్సరం థీమ్ పని ప్రదేశాలలో మానసిక ఆరోగ్యాన్ని ప్రధానంగా చేశారన్నారు, ఉద్యోగులతో పాటు ప్రజలు కూడా మానసిక వ్యాధులు నిర్మల పట్ల అవగాహన పెరగాలన్నారు , నిరాశ ఆందోళన వంటి సమస్యలను మొగ్గ దశలోనే గుర్తించగలిగితే వాటిని సులభంగా నివారించవచ్చు మత్తు పానీయాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి క్రమం తప్పకుండా యోగా మెడిటేషన్ చేయాలన్నారు, మానసిక ధైర్యాన్ని కలిగి ఉండాలన్నా రు.ఎవరైనా మనసికంగా ఇబ్బంది పడుతున్న వారు వైద్యశాలకు వెళ్లలేని పరిస్థితిలో 14416 నెంబర్ కి కాల్ చేసి సలహాలు సూచనలు తీసుకోగలరని వైద్య సదుపాయం కొరకు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు ఓ పి నెంబర్ 06 లో కానీ కడప రిమ్స్ నందు ఓ పి నెంబర్ 3 నందు గాని వైద్య సదుపాయం అందుబాటులో ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ జయలక్ష్మి అంగన్వాడీ టీచర్లు అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు

ఒపి చార్జీల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న

ప్రైవేటు హాస్పిటల్స్‌పై చర్యలు తీసుకోవాలి

డివైఫ్ఐ

కడప అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) : జిల్లాలో ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యాలు ఒపి పేరుతో వందల రూపాయలు ఫీజులు అధికంగా వసూలు చేస్తు న్నారని అటువంటి హాస్పిటల్స్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డివైఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివ కుమార్ డిమాండ్ చేశారు.గురువారం నాడు కడప జిల్లా కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నగరంలో,జిల్లా లో ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యాలు పేద ప్రజల నుండి అధిక ఫీజుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారు అన్నారు.ఒక్క ఒపి (ఔట్ పేషెంట్) ఫీజులు 400,500 రూపాయలు వసూలు చేస్తున్నారు.పేద మధ్యతరగతి ప్రజల నుండి ఈ స్థాయిలో వసూలు చేస్తున్న వైద్య శాఖ అధికారులు పట్టించుకోలేదు నందు.బహిరంగంగా 400,500 అని బోర్డులు కూడా పెట్టీ వసూలు చేస్తున్నారు అన్నారు.కేవలం ఒపి ఫీజులు మాత్రమే కాదని వైద్యం చేయించుకోవడానికి వచ్చిన రోజులకు వివిధ రకాల టెస్టుల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారు అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని అన్నారు.సమావేశంలో నగర కన్వీనర్ విజయ్ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి

విస్తృతంగా డ్రోన్ల వినియోగం

సామాన్యులకు న్యాయం జరిగేలా చూడాలి సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు

కడప అక్టోబర్ 25 (ఆంధ్రప్రత్రిక) : పోలీస్ స్టేషన్‌కు వచ్చే సామాన్యుల ఫిర్యాదులకు తక్షణం స్పందించి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం క్యాంప్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ గంజాయి, మెడికల్ షాపుల్లో అక్రమంగా విక్రయించే మత్తు కలిగించే మాత్రల విక్రయాలపై నిఘా ఉంచి దాడులు నిర్వహించాలని ఆదేశించారు.అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డ్రోన్ల ద్వారా నిఘా ఉంచి దాడులు ఉధృతం చేయాలని ఆదేశించారు. సమర్థవంతంగా ట్రాఫిక్ ను నియంత్రించేందుకు డ్రోన్ల ను వినియోగిం చాలన్నారు.రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు ఉన్న వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు.**విధి నిర్వహణలో అలసత్వం తగదు** చర్యలు తప్పవని హెచ్చరించారు. పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ నిబంధనల మేరకు అపార్ట్ మెంట్లు, కమర్షియల్ కాంప్లెక్స్ లు, ఇతర దుకాణాలు, లాడ్జిలు, హొటళ్లలో తప్పనిసరిగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలలో పోలీసుల విధులు, దర్యాప్తు విధానం, తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు కడప డి.ఎస్.పి ఏ.వెంకటేశ్వర్లు, మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్, ఎస్.బి ఇన్స్పెక్టర్ యు.వెంకట కుమార్, సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి , కడప వన్ టౌన్ సి.ఐ రామకృష్ణ, చిన్నచౌకు సి.ఐ తేజోమూర్తి, తాలూకా సి.ఐ వెంకటేశ్వర్లు, రిమ్స్ సి.ఐ సీతారామి రెడ్డి, చెన్నూరు సి.ఐ పురుషోత్తం రాజు, సి.కె దిన్నె సి.ఐ శివశంకర్ నాయక్, పాల్గొన్నారు.

అసైన్డ్ మెంట్ కమిటీలు నిర్వహించి

పేదలకు భూములు పంచాలి

వ్యవసాయ కార్మిక సంఘం అట్లూరు మండల అధ్యక్ష కార్యదర్శిలు ఏ.దుర్గమ్మ ఇ.రమణ డిమాండ్

అట్లూరు అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక): అట్లూరులో భూకబ్జా దారుల చేతుల్లోని భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు అసైన్డ్ మెంట్ కమిటీ ద్వారా భూములను పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం అట్లూరు మండల కార్యదర్శి ఇ.రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అట్లూరు మండలంలో విలేకరుల సమావేశం ఇ.రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారిన ప్రతిసారీ పేదలకు దక్కాల్సిన భూములు కుంచీంచుకు పోతున్నాయని ఏపార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీ నాయకులు భూములను ఆక్రమించు కోవటం సాధారణ మైందని వారు ఆరోపించారు.సోమశిల మునక ప్రాంతమునకు చెందినవారి భూములను గతప్రభుత్వం లో కొంతమంది నాయకులు ఆక్రమించుకుని అనుభవిస్తు0టే అధికారులు చోద్యం చూస్తున్నారని నిర్వాసితులకు న్యాయం చేయలేదని వారు విమర్శించారు,రాష్ట్ర ప్రభుత్వం ఆడంబరంగ రెవిన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలు పరిష్కరిస్తామని చెప్పారని ఇప్పటికీ అనేక కారణాలతో రెండు దపాలుగా రద్దు చేశారనీ రెవిన్యూ సదస్సులు నిర్వహించి అసైన్డ్ మెంట్ కమిటీద్వారా కాకుండా భూములు పొందిన భూకబ్జా దారుల నుండి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని వాటిని పేదలకు పంచాలని వారు డిమాండ్ చేశారు, అట్లూరు మండలం నల్లాయపల్లె పొలంలో సర్వే నంబర్ 40 నందు వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అలాగే పంచాయతీలో వందల సంఖ్యలో భూమిలేని పేదలు ఉన్నారని వారందరూ గత5, నెలలుగా భూపోరా టంలో పాల్గొని ముళ్ళ పొదలు తొలగించారని.వారందరికీ అసైన్డ్ మెంట్ కమిటి ధ్వార పట్టాలు మంజురుచేయాలని డిమాండ్ చేశారు, ఈకార్యక్రమంలో అట్లూరూ మండల నాయకులు ఏ.గురమ్మ బి.స్వప్న బి.గంగయ్య తదితరులు పాల్గొన్నారు,

దేవాలయ కమిటీలలో

బ్రాహ్మణులకు చోటు కల్పించడం అభినందనీయం

– సీనియర్ ఆడిటర్ కంటి రామ్మోహన్‌రావు

గూడూరు అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) : ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గ సమావేశములో ముఖ్యమంత్రి అధ్యక్షతన కూటమి ప్రభుత్వం కొన్ని ముఖ్యమైయన విషయములపై చర్చించి నిర్ణయం తీసుకోవడమైనది అందులో ముఖ్యంగా స్థానిక దేవాలయ కమిటీలలో సభ్యులుగా బ్రాహ్మణులకు చోటు కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతను మంత్రి వర్గ సభ్యులు నిర్ణయం తీసుకోవడమైనది. ఈ విషయము చాల సంతోషదాయకమైనది. ఈ చర్య వలన హిందూ సమాజ అభివృద్ధికి , దేశ అభివృధికి తోడ్పడుతుందని వారికీ తిరుపతి జిల్లా, గూడూరు ఆదిశంకర బ్రాహ్మణ సేవా సంఘం తరపున కృతజ్ఞతలు తెలియచేయడమయినది. ఈ కార్యక్రమములో సంస్థ గౌరవ అధ్యక్షుడు శ్రీకంటి రామ మోహన్ రావు , ప్రెసిడెంట్ ప్రసాద్, కార్యదర్శి నరేష్ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ

గూడూరు అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) : గూడూరు పట్టణంలోని ఓం శ్రీ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు దుస్తులు , దుప్పట్లను లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వై.జె.పి అధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ రీజియన్ చైర్మన్ అర్.వి.రావు ,మాజీ అధ్యక్షులు రవీంద్ర రెడ్డి లు మాట్లాడుతూ క్లబ్ ద్వారా పట్టణ, పరిసర ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరచు కోవాలన్నారు. ఈ కార్యక్రమం లో క్లబ్ సభ్యులు గురునాథం,మురళి నాయుడు ,ప్రసాద్ , ఎస్.ఎల్.ఎన్ స్వామి,గోపీనాథ్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

పశు గణన సమర్థవంతంగా చేపట్టాలి

– గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

గూడూరు అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) : 21వ అఖిలభారత పశుగణన ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అన్నారు . గూడూరు పట్టణం లోని గూడూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పశుసంవర్ధక శాఖ అధికారులు 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమంలో వినియోగించే కిట్లను ఎమ్మెల్యే సునీల్ కుమార్ పశుసంవర్ధక శాఖ అధికారులు సిబ్బందికి అందజేసి పోస్టర్లను విడుదల చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమం నేటి నుండి 2025 ఫిబ్రవరి నెల వరకు జరుగుతుందని ఈ కార్యక్రమంలో వచ్చిన గణాంకాల ఆధారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పశువుల సంరక్షణకు , వాటి పోషణకు అవసరమైన ప్రణాళికలను రూపొందించి అమలు చేయడానికి వీలవుతుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య శాఖ సహాయ సంచాలకులు సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నేత గంగా ప్రసాద్‌పై

అనుచిత వ్యాఖ్యలు సమంజసం కాదు

– గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్

గూడూరు అక్టోబర్ 25, (ఆంధ్రపత్రిక) : పారిశ్రామికవేత్త సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు గంగా ప్రసాద్ పై సూళ్లూరుపేట నియోజకవర్గం పెళ్లకూరు మండలానికి చెందిన మాజీ జెడ్పిటిసి వైసిపి సీనియర్ నాయకుడు సత్యనారాయణ రెడ్డి చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ హెచ్చరించారు. గూడూరు పట్టణంలోని గూడూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమెల్యే సునీల్ కుమార్ టిడిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ సత్యనారాయణ రెడ్డి యొక్క జీవితం ఎలాంటిదో మాకు బాగా తెలుసు అని అన్నారు . ఏనాడు ఏ నాయకుడు గురించి బహిరంగంగా ప్రస్తావించని గంగా ప్రసాద్ పై సత్యనారాయణరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని హెచ్చరించారు . హుందా తనంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా

విక్రయించినా చర్యలు తప్పవు

జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు

కడప, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక) ; బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి.దీపావళి పర్వదినాన టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి.జిల్లాలో టపాసులు ఎక్కడైనా అక్రమంగా విక్రయిస్తున్నా, నిల్వ ఉంచినా డయల్ 100 గాని,స్థానిక పోలీసు స్టేషన్ లో గాని సమాచారం అందించాలి.జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా అటువంటి వారి పై ప్రేలుడు పదార్థాల చట్టం, ఐపిసి సెక్షన్స్ ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. సూచించిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోని నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక నిరోధక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.ఆ పరిసరాల్లో ఏమి చేయాలో... ఏమి చేయకూడదో తగు సూచనలు చేస్తూ బోర్డులను ప్రదర్శనలో ఉంచాలి.చిన్న పిల్లలను బాణా సంచా దుకాణాల్లో విక్రయాలకు ఉంచుకోరాదన్నారు.లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు.నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.బాణ సంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచినా విక్రయాలు జరిపినా తయారుచేసినా వాటిని వినియోగించినా అటువంటి వారి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ – 100 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని,సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు.

వాస్తవాలు రాయాలి

(మొదటిపేజీ తరువాయి)

వాస్తవాలంటూ కీలక వివరాలను వెల్లడించారు. వైఎస్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే ఈ లేఖ రాసినట్లు పేర్కొన్నారు. 'ఈరోజు పొద్దున సాక్షి పేపర్ చూశాను. సాక్షి మీడియా జగన్ మోహన్ రెడ్డి చేతిలో ఉంది. కాబట్టి ఏదైనా నమ్మించగలరు. అయినా వైఎస్సార్ అభిమానులకు అసలు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నం నాది. వైఎస్సార్ కుటుంబంలో ఆస్తుల తగాదా రోజురోజుకూ ముదురుతుంది. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్, అతడి చెల్లెలు ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మధ్య ఆస్తుల పంపకంపై బహిరంగ యుద్ధం జరుగుతుంది. ఈ సందర్భంగా వైఎస్సార్ అభిమానులు వాస్తవాలను గ్రహించాలంటూ మూడు పేజీల లేఖను శుక్రవారం విడుదల చేశారు. జగన్ ఏదైనా నమ్మించగలడంటూ లేఖను ప్రారంభించిన ఆమె వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బతికున్న కాలం నుంచి నేటి వరకు జరిగిన ఆస్తుల విషయంలో జరిగిన అంశాలను ఆమె ప్రస్తావించారు. రాజశేఖర్‌రెడ్డి స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలేనని, వాటికి జగన్‌మోహన్‌రెడ్డి సొంతం కాదని, ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ గార్డియన్ మాత్రమేనని స్పష్టం చేశారు.

చిత్ర పరిశ్రమకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. రాష్ట్రంలోని ఏదైనా పర్యాటక ప్రాంతానికి వెళ్తే మూడు నాలుగు రోజులు అక్కడే ఉండేలా ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. విశాఖపట్నంలో సీఐఐ ఆధ్వర్యం లో నిర్వహించిన టూరిజం ట్రావెల్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణ, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో సినిమాల చిత్రీకరణలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. సినిమాల చిత్రీకరణ జరిగితే రెవెన్యూ పెరుగుతుందని మంత్రి చెప్పారు. టికెట్ల ధరలు పెంచాలని అడుగుతున్నారని, తెలుగు సినిమాలకు తప్పకుండా సహకారం అందిస్తామని, అంతకంటే ముందు చిత్ర పరిశ్రమ విజయవాడకు తరలివస్తే మరింత ఉపయుక్తంగా ఉంటుందని ఆయన అన్నారు. ఎక్కువ పెట్టుబడులు పెట్టే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదని, అందుకే పీపీపీ విధానంపై దృష్టిపెడుతున్నామని తెలిపారు. అందరి సలహాలు తీసుకొని అందరికీ అనుకూలంగా ఉండేలా త్వరలో టూరిజం పాలసీ తీసుకొస్తామని చెప్పారు. స్వదేశీ దర్శన్, ప్రసాద్ పథకాల కింద రాష్ట్రానికి త్వరలో రూ.1000 కోట్లు కేటాయిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి దుర్గేశ్ చెప్పారు. రాష్ట్రంలో భారీ తీర ప్రాంతం ఉన్నా బ్లూ ఫాగ్ బీచ్ ఒక్కటే ఉందని అన్నారు. మిగిలిన బీచ్‌లను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తామని చెప్పారు. ఏపీలోని పర్యాటక ప్రాంతాలపై అందరూ కలసి ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్రంలో చిత్రీకరణ జరుగుతున్న ప్రాంతాల అసలైన పేర్లను సినిమాల్లో ప్రస్తావించాలన్నారు. అప్పుడే ఈ ప్రాంతాల గురించి అందరికీ తెలుస్తుందని అభిప్రాయపడ్డారు.

అల్లు అర్జున్ పిటిషన్‌పై విచారణ..

(మొదటిపేజీ తరువాయి)

జరిపింది. ఎఫ్ఐఆర్ ఆధారంగా నవంబరు 6 వరకు తదుపరి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశించింది. నవంబరు 6న తగిన ఉత్తర్వులిస్తామని హైకోర్టు తెలిపింది. సార్వత్రిక ఎన్నికల సమయంలో నంద్యాల వైకాపా అసెంబ్లీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఇంటికి అల్లుఅర్జున్ వచ్చారు. వైకాపా శ్రేణులు పట్టణ శివారు నుంచే భారీ వాహనాలు, మోటారు సైకిళ్లతో ప్రదర్శనగా పట్టణంలోకి ఆయన్ను తీసుకువచ్చాయి. ఆయన పర్యటనకు అధికారిక అనుమతులూ లేకపోయినా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఈ విషయాన్ని కొందరు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అల్లు అర్జున్, శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డిలపై అప్పట్లో నంద్యాల రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఉచిత సిలిండర్ పథకం..

(మొదటిపేజీ తరువాయి)

సిలిండర్ ఇప్పిస్తామని పేర్కొన్నారు. గ్యాస్ కనెక్షన్‌కు అర్హత కలిగిన ఎల్పీజీ కనెక్షన్, తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ఉండాలని సూచించారు. సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు వారి ఖాతాల్లోకి డబ్బు జమ అవు తుందని , పథకం అందకపోతే టోల్‌ఫ్రీ నెంబర్ 1967 ఫోన్‌చేసి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఈరోజే దీనికి సంబంధించిన ఉత్తర్వులు ఇస్తామని వివరించారు. అక్టోబర్ 31 నుంచి మార్చి 31 వరకు మొదటి సిలిండర్‌ను బుక్ చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ కంపెనీలకు రూ. 894 కోట్లను సీఎం చేతుల మీదుగా అందించబోతున్నామని వెల్లడించారు. రెండో సిలిండర్ ఏప్రిల్ 1 నుంచి జులై 31 వరకు , ఆగస్టు 1 నుంచి డిసెంబర్ 31 వరకు మూడో సిలిండర్ కోసం బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్‌కార్డులు అందించబోతున్నామని, వాటి డిజైనింగ్ జరుగుతుందని తెలిపారు. కోటి 55 లక్షల కనెక్షన్‌లకు గ్యాస్ సిలిండర్‌లు పంపిణీ చేస్తున్నామని, వీటిలో కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం కేవలం 9 లక్షల 65 వేల సిలిండర్లు వస్తున్నాయని తెలిపారు.

కాలినడకన తిరుమల వెళ్తున్నారా..?



తిరుపతి,అక్టోబరు 25(ఆంధ్రపత్రిక): తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతీ రోజూ వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. శ్రీవారిని నడకమార్గంలో వెళ్లి దర్శించుకునే భక్తుల సంఖ్య కూడా పెద్ద సంఖ్యలో ఉంటుంది. అయితే గుండె సంబంధిత సమస్యలు, పలు అనారోగ్య సమస్యలు ఉన్న వారు నడకమార్గంలో వెళ్లడం వల్ల ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇలాంటి వారి కోసమే టిటిడి కీలక సూచనలు చేసింది. 60 ఏళ్లు దాటిన వృద్ధులు, మధుమేహం, అధిక రక్తపోటు, ఉబ్బసం, మూర్ఛ, కీళ్ల వ్యాధులు ఉన్న భక్తులు తిరుమలకు కాలినడకన రావడం మంచిది కాదు. ఊబకాయంతో బాధప డుతున్న భక్తులు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు తిరుమల కొండకు నడక దారిన రావడం శ్రేయస్కరం కాదు. తిరుమల కొండ సముద్ర మట్టానికి చాలా ఎత్తులో ఉండటం కారణంగా ఆక్సిజన్ స్థాయి తక్కువగా ఉంటుంది. కాలినడకన రావడం చాలా ఒత్తిడితో కూడుకున్నది.. కాబట్టి గుండె సంబంధిత వ్యాధులు, ఉబ్బస వ్యాధిని తీవ్రతరం చేసే అవకాశం ఉంది.. కనుక భక్తులు తదనుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న భక్తులు వారి రోజువారి మందులు వెంట తెచ్చుకోవడం ద్వారా సమస్యలను నివారించవచ్చు. కాలినడకన వచ్చే భక్తులకు ఏమైనా సమస్యలు ఎదురైతే అలిపిరి కాలిబాట మార్గంలోని 1500 మెట్టు, గాలి గోపురం, భాష్యకార్ల సన్నిధి వద్ద వైద్య సహాయం పొందవచ్చు. తిరుమలలోని ఆశ్వినీ ఆసుపత్రి, ఇతర వైద్యశాలల్లో నిరంతర వైద్య సదుపాయం పొందవచ్చు. దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అత్యవసర పరిస్థితుల్లో తిరు పతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో డయాలసిస్ సౌకర్యం అందుబాటులో ఉంది. తిరుమలకు కాలినడకన రాదలచిన భక్తులు పై సూచనలను తప్పనిసరిగా పాటించాలని.. తమకు సహకరించాలని ఓ ప్రకటనలో టిటిడి విజ్ఞప్తి చేసింది.

హైదరాబాద్ అభివృద్ధి జరగాలి

(మొదటిపేజీ తరువాయి)

గాంధీ వారసులుగా అంతర్జాతీయ స్థాయిలో బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతాం. కానీ బీజేపీ, బీఆర్ఎస్ వీటిని ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సదరన్ రైజింగ్ సమ్మిట్ లో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. గాంధీ ఐడియాలజీ కేంద్రం గా బాపూ ఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా నగరంలోని బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తాం. దేశం మొత్తం మాట్లాడుకుంటున్న సర్దార్ పటేల్ విగ్రహం తరహాలో హైదరాబాద్ లోని బాపూ ఘాట్‌లో మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అన్నారు. తెలంగాణలో ఫాంహౌస్ పాలిటిక్స్ చేస్తున్నారని, దేశంలో ఎక్కడైనా ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా ఉన్నారా..అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్యాలెస్ పాలిటిక్స్ చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అధికారం కోల్పోయినా కేసీఆర్ ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా ప్రజల తరపున గొంతుక అసెంబ్లీలో వినిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంపై మాజీ సీఎం కేసీఆర్ కు నమ్మకం ఉందా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ తనని తాను ఓ జమీందార్ గా భావిస్తున్నారు. ఇలాంటి వారిని ప్రజలు ఎక్కువ రోజులు సహించరని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీకి, మాజీ సీఎం కేసీఆర్‌కి తాను ఒకటే మాట చెబుతున్నానని.. నిజంగానే అభివృద్ధి జరగా లని భావిస్తే తనతో మాట్లాడాలన్నారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని రాజకీయాలు చేయాలని, దాంతో అభివృద్ధికి ఏ ఆటంకాలు ఉండవన్నారు. తెలంగాణలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం వ్యతిరేకిస్తోందని సీఎం ఆరోపించారు.

వైద్యరంగంలో ఆధునిక సాంకేతికత అవసరం

(మొదటిపేజీ తరువాయి)

ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో శుక్రవారం నిర్వహించిన రెండవ స్నాతకోత్సవంలో ఆమె మాట్లాడారు. ప్రజల జీవితాలను రక్షించడంతో ముడిపడి ఉన్నందున వైద్య నిపుణుల నిర్ణయాలను వెల్లడించడంలో విస్తృతమైన బాధ్యతలను కలిగి ఉన్నారని అన్నారు. 2047 నాటి వికసిత్ భారత్ కలను సాకారం చేయడంలో వైద్య నిపుణులు నిర్ణయాత్మకమైన పాత్ర పోషిస్తారని అన్నారు. ఆధునిక సాంకేతికత మానవుని జీవితాన్ని వేగంగా ప్రభావితం చేసే యుగంలో మనం ఉన్నామని, మారుమూల ప్రజల సంక్షేమం కోసం ఈ సాంకేతికతను వినియోగించాలని అన్నారు. ఎయిమ్స్ రారుపూర్ ఈ దిశగా తీవ్రంగా కృషి చేస్తోందని ప్రశంసించారు. గడిచిన 10 ఏళ్లలో మెడికల్ కాలేజీలు, ఎయిమ్స్లో ఎంబిబిఎస్, పిజి సీట్లు పెరిగాయని అన్నారు.

మోదీతో జర్మనీ ఛాన్స్‌లర్ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

చర్చించనున్నారు. ముఖ్యంగా రక్షణ, వాణిజ్యం, స్వచ్ఛ ఇంధన రంగాలపై ఇరువురు నేతలు విస్తృత స్థాయిలో చర్చలు జరపున్నట్లు తెలుస్తోంది. 18వ ఆసియా పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్‌లో పాల్గొనేందుకు జర్మనీ ఛాన్స్‌లర్ గురువారం భారత్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. మూడు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీకి వచ్చారు. గురువారం అర్ధరాత్రి వచ్చిన ఛాన్సలర్‌ను రాష్ట్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిత్యానంద రాయ్ కలుసుకున్నారు. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు స్కోల్జ్ అక్టోబర్ 24 నుంచి 26 వరకు భారత్‌లో అధికారికంగా పర్యటిస్తారని ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మెరుగైన భద్రత, రక్షణ సహకారంతో పాటు ఆర్థిక సహకారం.. స్థిరమైన అభివృద్ధి భాగస్వామ్యంపై ఇరువురు నేతలు చర్చించనున్నారని తెలుస్తోంది. అదే విధంగా శుక్రవారం ఢిల్లీలో జరగనున్న 18వ ఆసియా పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్ సమ్మిట్‌లో ఇరువురు నేతలు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో జర్మనీతో పాటు ఇతర దేశాలకు చెందిన వ్యాపారులు, అధికారులు, రాజకీయ ప్రతినిధులు పాల్గొననున్నారు. అనంతరం జర్మీ ఛాన్సలర్ గోవాకు వెళ్లనున్నారు. భారత్, జర్మనీలు 2000 నుంచి వ్యూహాత్మక భాగస్వామ్యం కలిగి ఉన్నట్లు భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు

వాషింగ్టన్,అక్టోబర్ 25 : అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్నవేళ అధ్యక్ష అభ్యర్థుల ప్రచారం మరింత జోరందుకుంది. ఓటర్లను ఆకట్టుకోవడం కోసం హామీలతో పాటు పరస్పర విమర్శలతో ప్రచారం అంతకంతకూ వేడెక్కుతోంది. తాజాగా అగ్రరాజ్య ఉపాధ్యక్షురాలు, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ పై రిపబ్లికన్ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యక్తిగత విమర్శలకు దిగారు. ఆమె అధికారంలోకి వస్తే చైనా ఆడేసుకుంటుందని ఎద్దేవా చేశారు. ప్రచారంలో భాగంగా ట్రంప్ ఓ రేడియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా హోస్ట్ మాట్లాడుతూ.. ఒకవేళ కమలాహారిస్ విజయం సాధిస్తే ఆమె చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో చర్చలు జరపాల్సి ఉంటుంది. అప్పుడు ఆమెతో జిన్‌పింగ్ ఎలా వ్యవహరిస్తారని ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి మాజీ అధ్యక్షుడు బదులిస్తూ.. 'ఓ చిన్న పిల్ల మాదిరిగా ఆమెను చూస్తారని అంటూ వ్యాఖ్యానించారు. ఆమెను చిన్న పిల్లను చేసి చాక్లెట్లను లాగేసినట్లు మనదంతా దోచుకుంటారు. ఏం జరుగుతుందో కూడా ఆమెకు అర్థం కాదు. చెస్‌ను అప్పుడే మొదలుపెట్టిన ఆటగాడితో గ్రాండ్ మాస్టర్ ఆడితే ఎలా ఉంటుందో.. వారిద్దరి చర్చలు కూడా అలాగే ఉంటాయని అంటూ ట్రంప్ ఎద్దేవా చేశారు. ఆమెకు మరో నాలుగేళ్లు అధికారమిస్తే ప్రజల జేబులన్నీ ఖాళీ చేస్తారంటూ దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో ట్రంప్, హారిస్ మధ్య ఉత్కంఠ పోరు ఉండనున్నట్లు పోల్ సర్వేలు అంచనా వేస్తున్నాయి. ఈ సర్వేల్లో మొన్నటివరకు హారిస్ ఆధిక్యంలో ఉండగా.. తాజాగా ట్రంప్ కాస్త ముందంజలోకి వచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ నిర్వహించిన సర్వేలో ట్రంప్‌నకు 47శాతం మద్దతు రాగా.. హారిస్‌కు 45శాతం ఓట్లు పోలయ్యాయి. హారిస్ కంటే రెండు పాయింట్ల ఆధిక్యంలో ఉన్నారు. అటు స్వింగ్ రాష్ట్రాల్లోనూ ట్రంప్,హారిస్ మధ్య పోటాపోటీగా ఉండనున్నట్లు సర్వేలు అంచనా వేస్తున్నాయి.

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

తదుపరి విచారణ నవంబర్ 4కు వాయిదా

హైదరాబాద్,అక్టోబరు 25 (ఆంధ్రపత్రిక): ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిల్‌ను దాఖలు చేశారు. పార్టీ పర్సన్‌గా వాదనలను కేఏ పాల్ వినిపించారు. కేఏ పాల్ వాదనలు విన్న తర్వాత ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 4వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. తెలంగాణ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హత్యాచారులపై హైకోర్టులో మరో పిల్ దాఖలైంది. ఈ పిల్‌ను కూడా కేఏ పాల్ దాఖలు చేశారు. కేఏ పాల్ వాదనలను వినిపించారు. వాదనలు విన్న అనంతరం తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 4వ తేదీకు హైకోర్టు వాయిదా వేసింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్ట్ విచారణ చేసింది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు ప్రకటించాలని కోరుతూ కూకట్?పల్లి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం ఈరోజు విచారణ చేసింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్ గౌడ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పులున్నా పరిగణలోకి తీసుకోవడంలేదన్నారు. పిటిషనర్ల తరపు న్యాయవాదులు. దీనిపై ఇవాళ హైకోర్టులో విచారణ జరిగింది. కాగా బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జులై 3న హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది. ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారని.. వారిని అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, హుజూరాబాద్? శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డిలు కొద్ది రోజుల క్రితం వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.

భారత్, చైనాల మధ్య కుదిరిన సయోధ్య

న్యూఢిల్లీ,అక్టోబర్ 25 : భారత్, చైనాల మధ్య వాస్తవాధీన రేఖ వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలికేలా ఇటీవల ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందం జరిగింది. ఇది చర్చలకు ఉన్న బలమని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. అందుకు అనుగుణంగానే సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ ప్రక్రియ తాజాగా మొదలైంది. తూర్పు లద్దాఖ్ సెక్టార్‌లోని రెండు కీలకప్రాంతాలైన డెమ్చోక్, డెస్పాంగ్ నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి మరలుతున్నట్లు భారత రక్షణశాఖ అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఒప్పందం ప్రకారం.. ఈ ప్రాంతంలోని సైనిక సామగ్రి, ఇతర పరికరాలను భారత బలగాలు వెనక్కి తీసుకొస్తున్నట్లు ఆ అధికారులు పేర్కొన్నారు. ఇక్కడి టెంట్లు, తాత్కాలిక నిర్మాణాలను కూడా ఇరుదేశాల బలగాలు తొలగిస్తున్నట్లు వెల్లడించారు. చార్డింగ్ లా పాస్‌కు సమీపంలోని నదికి పశ్చిమదిశగా భారత బలగాలు, తూర్పు దిశగా చైనా బలగాలు వెనక్కివెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈప్రాంతాల్లో సరిహద్దులకు ఇరువైపులా దాదాపు 10-12 తాత్కాలిక నిర్మాణాలు, 12 టెంట్లు ఉన్నట్లు తెలుస్తోంది. బలగాల ఉపసంహరణ ప్రక్రియంతా పూర్తయిన తర్వాత మరో 4-5 రోజుల్లో డెస్పాంగ్, డెమ్చోక్ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను పునరుద్ధరించనున్నట్లు సమాచారం. వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై ఇరుదేశాల మధ్య ఇటీవల ఒప్పందం కుదిరింది. దీనిప్రకారం.. 2020 గల్వాన్ ఘర్షణలకు ముందు నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి కొనసాగనుంది.

ఢిల్లీలో తీవ్రంగా వాయు కాలుష్యం

(మొదటిపేజీ తరువాయి)

మాత్రమే కాకుండా దేశంలోని పలు ప్రాంతాల్లో వాయు కాలు ష్యం తీవ్రంగా పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. శీతాకాలం, పండుగలు సమీపిస్తుండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈ మేరకు వివిధ రాష్ట్రాల్లోని వైద్య ఆరోగ్య శాఖలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పలు హెచ్చరికలు జారీ చేసింది. వాయు కాలుష్యం తీవ్రతరం అవుతోందని.. ఇది అనారోగ్య పరిస్థితులకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. బహిరంగ ప్రదేశాల్లో వాకింగ్‌కు వెళ్లడం, ఆటలు ఆడటం వంటి వాటికి ప్రజలు దూరంగా ఉండాలని తెలిపింది. ముఖ్యంగా గర్భిణి స్త్రీలు, పిల్లలు, వృద్ధులు, ట్రాఫిక్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అంతేకాకుండా పంట వ్యర్థాలను తగలపెట్టడం, పండగ సమయంలో బాణాసంచా కాల్చడం వంటివి తగ్గించడం అతిముఖ్యమైన చర్యలుగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రభుత్వ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు గాలి నాణ్యతను పర్యవేక్షించాలని సూచించింది. శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు కాలుష్యానికి దూరంగా ఉండాలని.. అలాంటివారు బహిరంగ ప్రదేశాల్లో తిరగడం తగ్గించాలని పేర్కొంది. 'వాతావరణ మార్పు మానవులపై ప్రభావం' జాతీయ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది.

ఉచితంగా ఇసుక సరఫరా

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా జీవోను విడుదల చేశారు. ఉచిత ఇసుక పాలసీపై ఈ నెల 21న జరిగిన కేబినేట్ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. దీంతో, ఎటువంటి రుసుం చెల్లించకుండానే నిర్మాణ అవసరాలకు ఇసుకను తీసుకువెళ్లేలా ఆదే శాల్లో పేర్కొంది. నిర్మాణ రంగం వల్ల ఉపాధి ఆదాయం పెరుగుతున్నందున ఉచిత ఇసుక పూర్తిస్థాయిలో అమలుకు చర్యలు చేపట్టిన్నట్లు జీవోలో పేర్కొంది. దీనిలో భాగంగా సీనరేజ్ ఫీజు, మెరిట్ అన్ శాండ్, డీఎంఎఫ్ మాఫీకి చర్యలు చేపట్టినట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. స్థానికంగా ఇసుక లభ్యత రవాణా పెరుగుతుందని ప్రభుత్వం తెలిపింది. ఇసుక బ్లాక్ మార్కెటింగ్‌ను నివారించేలా విజిలెన్స్‌ను సైతం పటిష్టం చేయాలని నిర్ణయించింది. ఇసుక లభ్యతను పెంచేలా ప్రస్తుత ఇసుక పాలసీలో మార్పులు, చేర్పులు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఉచిత ఇసుకపై ఉన్న పన్నులు, స్వయంగా ఇసుక తవ్వకం, తరలింపు, ఇసుక లభ్యం కాని జిల్లాల్లో స్టాక్ యార్డులు ఏర్పాటు చేయాలని సూచించింది. విజిలెన్స్ మానిటరింగ్‌పై విధివిధానాలను మార్పులు చేసింది. ఇసుక అక్రమంగా తరలిపోకుండా జీపీఎస్, చెక్ పోస్టుల వద్ద తనిఖీలకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నిర్మాణ రంగంతో ఉపాధి ఆదాయం పెరుగుతున్నందున ఉచిత ఇసుక పూర్తిస్థాయిలో అమలుకు చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా సినరేజీ ఫీజు, మెరిట్ అన్ శాండ్ ,డీఎంఎఫ్ మాఫీకి చర్యలు చేపట్టినట్టు ఉత్తర్వుల్లో ఏపీ ప్రభుత్వం వెల్లడించింది. ఇసుక అక్రమంగా తరలి పోకుండా జీపీఎస్. చెక్ పోస్టుల వద్ద పటిష్ట తనిఖీలకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఉచిత ఇసుక ఆన్‌లైన్ బుకింగ్ విధానం అమలు చేస్తుంది.

నేటి నుంచి టిడిపి సభ్యత్వ నమోదు

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టేలా తెదేపా ఏర్పాట్లు చేస్తోంది. రూ.100 సభ్యత్వంతో తెదేపా కార్యకర్తలకు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా, వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సాయం అందించనున్నారు. అలాగే, రెండో దఫా నామినేటెడ్ పదవుల భర్తీపై ఉదయం నుంచి మూడు గంటల పాటు నేతలతో సీఎం చర్చించారు. సాధ్యమైనంత త్వరగా రెండో లిస్ట్ విడుదల చేసేలా కసరత్తు చేస్తున్నారు. మొదటి దశలో ఇచ్చిన 21 నామినేటెడ్ పదవులకు రెట్టింపు సంఖ్యలో రెండో జాబితా ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో కూటమి పక్షాలతోనూ చంద్రబాబు సంప్రదింపులు జరుపుతున్నారు. కష్టపడిన వారికే పదవి అనే విధానంలో భాగంగా నామినేటెడ్ పోస్టులకు ఎంపికపై చర్చించారు.

నౌక ఢీకొనడంతో కూలిన బాల్టిమోర్ వంతెన

న్యూయార్క్,అక్టోబర్ 25 : అమెరికాలోని బాల్టిమోర్‌లో నౌక ఢీకొనడంతో ఓ వంతెన కూలి పోయింది. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఈ ఘటనపై కార్గోషిప్‌కు చెందిన యజమానితో రూ.840 కోట్ల నష్టపరిహారం చెల్లింపునకు ఒప్పందం జరిగినట్లు అమెరికా న్యాయశాఖ తెలిపింది. 'ఆరుగురి ప్రాణాలు బలిగొనడంతో పాటు భారీ నష్టాన్ని కలిగించిన ఈ ఘోరమైన ఘటనకు దాదాపు ఏడు నెలల తర్వాత పరిష్కారం లభించింది. మేము ఒక ముఖ్యమైన మైలురాయిని చేరు కున్నాం. గ్రేస్ ఓషన్ ప్రైవేట్ లిమిటెడ్, సినర్జీ మెరైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా 101.1 మిలియన్ డాలర్లు (రూ.840 కోట్లు) చెల్లించేందుకు అంగీకరించాయని న్యాయశాఖ అధికారి బెంజమిన్ మిజర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన పునర్నిర్మాణానికి సంబంధించిన నష్టపరిహారాన్ని ఈ ఒప్పందంలో చేర్చలేదని న్యాయశాఖ వెల్లడించింది. ఇది మేరీల్యాండ్ రాష్ట్రానికి చెందిన ప్రత్యేక దావా అంశమని పేర్కొంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఆరుగురు కార్మికుల కుటుంబాలు దాఖలు చేసిన పిటిషన్లపై వాదనలు కొనసాగుతున్నట్లు తెలిపింది.

సిజెఐగా జస్టిస్ ఖన్నా 11న ప్రమాణం

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగుతారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయమూర్తిగా ప నిచేస్తున్న జస్టిస్ ఖన్నా, ప్రస్తుత సిజెఐ చంద్రచూడ్ పదవీ విరమణ తర్వాత నవంబర్ 11న ఆ పదవిని చేపట్టనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ ఇప్పటికే జస్టిస్ ఖన్నా పేరును తుదిపరి ప్రధాన న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేశారు. ప్రస్తుత న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేసిన ఒక రోజు తర్వాత, నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ నవంబర్ 8, 2022న సీజేఐగా బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ ఖన్నా నియామకానికి ప్రభుత్వ ఆమోదాన్ని ధృవీకరిస్తూ, కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని ప్రక టించారు. జస్టిస్ ఖన్నా 183 రోజులు మాత్రమే సీజేఐ ఉండనున్నారు. అంటే ఆయన కేవలం ఆరు నెలలు మాత్రమే ఈ పదవిలో ఉంటారన్నమాట. అతను మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి హన్స్ రాజ్ ఖన్నా మేనల్లుడు జస్టిస్ సంజీవ్ ఖన్నా జబల్‌పూర్ కేసులో ఇచ్చిన తీర్పుతో ఆయన ప్రసిద్ధి చెందాడు.

ఒడిశాలో తీరం దాటిన దానా తుఫాన్

(మొదటిపేజీ తరువాయి)

ఉదయం వరకు ఇది కొనసాగి తుపాన్ బలహీనపడనుంది. తుపాను తీరం దాటే సమయంలో భద్రక్, కేంద్రపార జిల్లాల్లో గంటలకు 120 కి.మీ వేగంతో తీవ్రంగా గాలులు వీచాయి. గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు నేలకూలాయి. తుపాన్ ప్రభావంతో ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విద్యా సంస్థలకు శుక్రవారం సెలవు ప్రకటించాలని అధికారులు రెండు రాష్ట్రాలకు సూచించారు. కోల్‌కతా, భువనేశ్వర్ ఎయిర్‌పోర్ట్‌ను గురువారం సాయంత్రం శుక్రవారం 9 గంటల వరకు మూసి ఉంచనున్నారు. రెండు రాష్ట్రాల్లో మొత్తం 400 రైళ్లను రద్దు చేశారు. అధికారులు తుపాను ప్రభావితమయ్యే ప్రాంతాలను నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పక్రియ చేపట్టారు. తీవ్ర తుఫాన్ దానా .. శుక్రవారం తెల్లవారు జామున పూరి సమీపంలోని ధమ్రా- హబాలి ఖాతి మధ్య ప్రాంతంలో తీరాన్ని దాటింది. దీంతో ఈ ప్రాం తంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. గంటకు వంద నుంచి నూట ఇరవై కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాల్లు తీరం దాటి సమయంలో వీస్తున్నాయి. ఇప్పుడు పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుంది... ఇది క్రమంగా బలహీనపడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉత్తర ఒరిస్సా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీని ప్రభావంతో ఉత్తరకొస్తా జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కూడా అక్కడక్కడ వర్షాలు పడడానికి ఆస్కారం ఉంది. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ మాట్లాడుతూ.. హబాలి ఖాతి నేచర్ క్యాంప్, ధమ్రాకు సమీపంలో తుపాన్ 'దానా' తీరం దాటిందని, రాత్రి 1:30 గంటల నుంచి శుక్రవారం తెల్లవారు జాము 3:30 గంటల మధ్య తీరం దాటిందన్నారు. ల్యాండ్‌ఫాల్ పక్రియ మరో 2-3 గంటల పాటు కొనసాగుతుందని, ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మధ్యాహ్నం నుంచి క్రమంగా బలహీన పడుతుందని, ఉత్తరాంధ్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రోణంకి కూర్మనాథ్ సూచించారు. మరోవైపు దానా తుపానుతో రాష్ట్రానికి ముప్పు తప్పింది. తీరం దాటే సమయంలో ఉత్తరాంధ్రలో పలుచోట్ల చెదురుమదురు వర్షాలు మాత్రమే కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఉత్తరాంధ్ర తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నందున ఈనెల 26 వరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రం హెచ్చరించింది. విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం ఓడరేవులలో రెండో నంబరు హెచ్చరిక ఎగురవేశారు. కళింగపట్నం, భీమునిపట్నం ఓడరేవులకు సమాచారం అందించారు.



ప్రకాశం బ్యారేజీ నుంచి మిగులు జలాలను విడుదల చేసిన ఇరిగేషన్ అధికారులు

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్

విజయవాడలోని సీతానగరం వద్ద దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీలో కొంత భాగం...

అమరావతి ప్రాంతంలో కొత్త రైల్వే లైన్ మంజూరు ప్రకటించటంతో సంబరాలు చేసుకున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి, నేతలు...

రాబోయే దీపావళి కోసం మట్టి దీపాలను తయారు చేస్తున్న కార్మికుడు..

ఏపీ ప్రజల ఆశలు?

కేంద్రం నుంచి భారీగా నిధులు...

అమరావతి, అక్టోబరు 25 (ఆంధ్రపత్రిక): ఏపీ ప్రజల ఆశలు నెరవేరుతున్నాయి రాజధాని వాసుల కలలు చిగురిస్తున్నాయి. ప్రతి దాంట్లో ఏపీకి కేంద్రం నుంచి అగ్ర తాంబూళం అందుతోంది. అడిగిందే తడువుగా ఏపీకి నిధుల వరద పారిస్తోంది. ఒక్క రాజధానికే కాదు శ్రీకాకుళం నుంచి శ్రీకాళహస్తి వరకు అమలాపురం నుంచి అనంతపురం వరకు. నవ్యాంధ్ర నలుమూలలా అభివృద్ధి జరిగేలా భరోసా దక్కుతోంది. కేంద్రం సరైన సమయంలో సహకారం అందిస్తూ ఉండడంతో కీలక ప్రాజెక్టులు పట్టాలెక్కుతున్నాయి. రూ.2,245 కోట్లతో 57 కి.మీ. రైల్వేలైన్ నిర్మాణం తాజాగా అమరావతి రైల్వే అనుసంధానం ప్రాజెక్టుకు సెంట్రల్ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2 వేల 245 కోట్ల రూపాయలతో 57 కి.మీ అమరావతి రాజధానికి కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణానదిపై 3.2 కి.మీ పొడవైన వంతెన నిర్మాణం చేపట్టనున్నారు. ఇదే కాకుండా మరో గుడ్ న్యూస్ చెప్పింది కేంద్రం. ఏపీలో రహదారుల అభివృద్ధికి రూ.252.42 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపింది. శ్రీకాకుళం జిల్లా రణస్థలం వద్ద 6 వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. దీంతో 2027 టార్గెట్ చంద్రబాబు ముందుకు వెళ్తున్నారు. 2027లోపు రాష్ట్ర అభివృద్ధికి కావాల్సిన మరిన్ని నిధులు పొంది ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కసరత్తు చేస్తున్నారు. మొత్తంగా జరుగుతున్న పరిణామాలన్నీ శుభ పరిణామాలని అటు ప్రభుత్వం ఇటు ప్రజలు భావిస్తున్నారు.

ప్రాజెక్టుల నిర్వహణ కోసం

రూ.983 కోట్లు

విడుదలకు సీఎం చంద్రబాబు అంగీకారం

అధికారులతో మంత్రి నిమ్మల సమీక్ష

విజయవాడ,అక్టోబరు 25 (ఆంధ్రపత్రిక): రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల్లో అత్యవసర పనులను చేపట్టాలని మంత్రి నిమ్మల రామా నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల సీఈ, ఎస్ఈలతో విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల అత్యవసర పనుల నిర్వహణకు సీఎం చంద్రబాబు విడుదల చేసిన రూ.284 కోట్లతో.. ఆ పనులను చేపట్టాలని అధికారుల కు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్ట్‌ల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన 2,323 పనులకు వెంటనే టెండర్లు పిలిచి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల అత్యవసర పనుల నిర్వహణకు ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేసిన రూ.284 కోట్లతో వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు. ఏపీవ్యాప్తంగా ప్రాజెక్ట్‌లలో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు వెంటనే టెండర్లు పిలిచి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల ఆపరేషన్, నిర్వహణ కోసం ప్రతి సంవత్సరం రూ.983 కోట్లు ఖర్చు పెట్టాల్సిఉండగా, వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.275 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని అధికారులు తెలిపారు. ఏడాదికి అవసరమైన రూ. 983 కోట్లు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారని అన్నారు. పంట కాలువలు, డ్రెన్లు, రిజర్వాయర్లు నిర్వహణకు అవసరమైన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ మేనేజ్‌మెంట్ పద్ధతిన తీసుకోవాలని సీఎం సూచించారని అన్నారు. జగన్ ప్రభుత్వ అసమర్థ విధానాలు, నిర్వహణా లోపాల కారణంగా, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 467 లిఫ్ట్ స్కీంలు మూలన పడ్డాయని, ఈ కారణంగా 2.90 లక్షల ఎకరాల సాగు తగ్గిందని అధికారులు వివరించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో మొత్తం లిఫ్ట్ ఇరిగేషన్ కింద ఉన్న 8.11 లక్షల ఎకరాల సాగుకు అవసరమైన 1047 ఎత్తిపోతల పథకాల నిర్వహణ, రిపేర్ల కోసం పదేళ్లకు యాన్యుటీ పద్ధతిన ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

తిరుమలలో టీటీడీ ఈవో విస్తృత తనిఖీలు

తిరుమల, అక్టోబరు 25 (ఆంధ్రపత్రిక): టీటీడీ ఈవో జె.శ్యామలరావు అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం తిరుమలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ముందుగా వకుళామాత కేంద్రీయ వంటశాలను పరిశీలించిన ఈవో నూతనంగా నిర్మిస్తున్న పీఏసీ-5ను తనిఖీ చేశారు. అక్కడ పనుల పురోగతి గురించి ఇంజినీరింగ్ అధికారులతో ఆరా తీశారు. అనంతరం కౌస్తుభం, సప్తగిరి, ఎస్ఎంసీ, షాపింగ్ కాంప్లెక్స్ వద్ద హోటళ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శిలా తోరణం వద్దకు చేరుకుని తనిఖీలు చేపట్టారు. ఔటర్ రింగ్ రోడ్డులో భక్తుల సౌకర్యార్థం టీటీడీ నిర్మిస్తున్న నూతన క్యూలైన్లు, మరుగుదొడ్లు, ఫుడ్ కోర్టులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిఈ సత్య నారాయణ, ఈఈ లు వేణు గోపాల్, సుబ్రహ్మణ్యం, డీఈ చంద్రశేఖర్, ఎస్టేట్స్ అధికారి వెంకటే శ్వరులు, డిప్యూటీ ఈఓ (హెల్త్) ఆశాజ్యోతి, హెల్త్ అధికారి డా.మధుసూదన ప్రసాద్, వీజీఓ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి షార్ట్ ఫిల్మ్ పోటీల్లో ఎస్ఆర్ఎంకు

ద్వితీయ బహుమతి

-రూ.1.50 లక్షల నగదు బహుమతిని గెల్చుకున్న విద్యార్థులు

అమరావతి,అక్టోబరు 25 (ఆంధ్రపత్రిక): కేంద్ర ప్రభుత్వ పరిధిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ (మినిస్ట్రీ ఆఫ్ హెూం అఫైర్స్) జాతీయ స్థాయిలో నిర్వహించిన షార్ట్ ఫిల్మ్ పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం విద్యార్థులు ద్వితీయ బహుమతిని గెల్చుకున్నారు. యూనివర్సిటీకి చెందిన సినిమేట్స్ క్లబ్‌లో సభ్యులైన ఇంజినీరింగ్ విద్యార్థులు దుర్వాసుల షణ్ముఖ శివ దుర్గేశ్, షేక్ తహీర్, ఆవుల శివలు ప్రకృతి విపత్తులు, భవిష్యత్ తరాలకు కల్పించాల్సిన రక్షణ అనే అంశంపై తయారు చేసిన షార్ట్ ఫిల్మ్‌ను జాతీయ స్థాయి పోటీలకు పంపారు. దేశం నలుమూలల నుంచీ అందిన మొత్తం 74 ఎంట్రీలను పరిశీలించిన న్యాయ నిపుణులు ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ విద్యార్థులు నిర్మించిన 'ఆఫ్టర్ షాక్' అనే షార్ట్ ఫిల్మ్‌కు ద్వితీయ బహుమతిని ప్రకటించారు. భూకంపాల సమయంలో ఇద్దరు వ్యక్తులు ఎదుర్కొన్న ఇక్కట్లను చక్కగా వివరించడమే కాకుండా ప్రతికూల పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడంలో విద్యార్థులు సఫలీకృతులయ్యారు. న్యూఢిల్లీలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో ఈ నెల 23న జరిగిన కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ చేతుల మీదుగా జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రాలను. రూ.1.50 లక్షల నగదు బహుమతిని అందుకున్నారు.

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన

ఆర్టీసీ నూతన ఈడి(ఇ),ఈడి(ఓ)లు

విజయవాడ,అక్టోబరు 25 (ఆంధ్రపత్రిక): విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి బదిలీలలో భాగంగా భాద్యతలు చేపట్టిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజనీరింగ్ (ఈ.డి.(ఇ),) చెంగల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆపరేషన్స్(ఈ.డి.(ఓ))అప్పల రాజ శుక్రవారం నాడు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని విజయవాడలోని విడిది కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ధాన్యం అమ్మిన 48 గంటల్లో రైతులకు సొమ్ము

- నియోజకవర్గంలో 32 కోట్లతో అభివృద్ధి పనులు
- ఇచ్చిన మాటకు ఎన్డీఏ ప్రభుత్వం ఒక్కొక్కటి అమలు
- కొత్త బస్సులు కొన్నాకే మహిళలకు ఉచిత ప్రయాణం
- కొత్తబస్సు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బత్తుల

కోరుకొండ, అక్టోబర్ 25 (ఆంధ్రపత్రిక): ధాన్యం అమ్మిన రైతులకు 48 గంటల్లో ప్రభుత్వం సొమ్ములు చెల్లిస్తుందని ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలు ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వెల్లడించారు. కోరుకొండ ఆర్టీసీ బస్టాండ్ వద్ద శుక్రవారం గోకవరం డిపో మేనేజర్ యు రామన్న దొర ఆధ్వర్యంలో ఆర్టీసీ కొత్త అద్దె బస్సును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ఎంతో స్పీడ్‌గా జరుగుతుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను ఒకొక్కటిగా ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. నాటి వైయస్సార్ ప్రభుత్వంలో రైతులు ఎంతో ఇబ్బందులు పడ్డారని, ధాన్యం అమ్మినప్పటికీ సొమ్ములు చెల్లించకుండా రైతులను కష్టాలు పాలు చేశారని తెలియజేశారు. అప్పటి ప్రభుత్వంలో ఉన్న ధాన్యం రైతుల బకాయిలు 1678 కోట్ల రూపాయలు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా చెల్లించడం జరిగిందన్నారు. ఎన్‌డిఏ కొత్త ప్రభుత్వంలో రైతులు ధాన్యం అమ్ముకుంటే 48 గంటల్లోపే రైతులకు సొమ్ములు చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నట్టు తెలియజేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్లు అందజేయడం జరిగిందని, దీపావళి నుండి మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేసే కార్యక్రమంలో భాగంగా మొదటి సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉచిత ఇసుక పథకంలో భాగంగా, ఇసుక ఎడ్ల బండిపై, ట్రాక్టర్‌పై తీసుకెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా ప్రజల అవసరాలు తీర్చే విధంగా చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. సీనరేజి లేదని, జీఎస్టీ బారం లేకుండా ఉచిత ఇసుక అందజేస్తున్నట్లు తెలియజేశారు. త్వరలో తల్లికి వందనం, రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా ప్రస్తుతం బస్సులు కొరత ఉండటంతో ఉన్న బస్సులు శిథిలం అవడంతో ఎన్డీఏ ప్రభుత్వం కొత్త బస్సులు కొంటుందని, ఇందులో భాగంగా ఎప్పటికీ 1470 బస్సులు కొనడం జరిగిందన్నారు. ఇంకా 1500 బస్సులు అవసరం ఉంటుందని కొత్త బస్సులు కొనడం పూర్తయిన వెంటనే మహిళలకు ఉచితం బస్సు ప్రయాణం అమలు చేయడం జరుగుతుందన్నారు. సాధారణ ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఆర్టీసీ గోకవరం డిపో ఆధ్వర్యంలో ఈరోజు కొత్త బస్సు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటికే గోకవరం నుండి కోరుకొండ మీదుగా బుచ్చంపేట రాజమండ్రి బస్ సర్వీస్ ఏర్పాటు చేశామని, అదేవిధంగా రాజానగరం మండలంలో రాజమండ్రి వరకు కొత్త సర్వీస్ ఏర్పాటు చేశామని వివరించారు. ప్రజలకు అవసరమైన అన్ని పనులు ఎన్డీఏ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రామన్నదొర, అసిస్టెంట్ మేనేజర్ అప్పారావు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేసిన 10 లక్షల 70 వేల రూపాయలు 11 మంది లబ్ధిదారులకు శుక్రవారం అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ మహిళా నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి, జనసేన మండల పార్టీ ఉపాధ్యక్షులు ముక్క రాంబాబు, గౌరవ అధ్యక్షులు బదిరెడ్డి దొర, గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మీ సరోజ వీర గణేష్, గళ్ళ రంగా, తన్నీరు తాతాజీ, చిట్టిప్రోలు సత్తిబాబు, బొమ్ముల గంగరాజు, తాటికొండ శ్రీను, తాటికొండ బుజ్జి, తెలుగుదేశం పార్టీ నాయకులు రొంగల శ్రీనివాస్, మాధబోయిన అప్పారావు, మాత ప్రభు, బడగళ్లపాటి శ్రీనివాస్,ఎన్డీఏ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com